News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :284 | ఖమ్మం | గురువారం, నవంబర్ 28, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## పిల్లలు చనిపోతే కానీ స్పందించరా..?

### ఫుడ్ పాయిజన్ ఘటనపై హైకోర్టు సీరియస్

- మాగనూర్ హైస్కూల్‌లో ఫుడ్‌పాయిజన్‌పై రిపోర్ట్ ఇవ్వండి
- విద్యార్థుల ప్రాణాలు పోయేదాకా స్పందించరా? అని ఫైర్
- తమకు అధికారమిస్తే డీఈవోను సస్పెండ్ చేస్తామని కామెంట్
- విచారణ వచ్చే నెల 2వ తేదీకి వాయిదా




:నారాయణపేట జిల్లా మాగనూర్ జడ్పీ హైస్కూల్‌లో ఫుడ్ పాయిజన్ ఘటనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకే స్కూల్‌లో 3 సార్లు ఫుడ్ పాయిజన్ జరుగుతుంటే అధికారులు నిద్రపోతున్నారా? అని ఫైర్ అయింది. స్కూల్‌లో ఫుడ్‌పాయిజన్ తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించడం లేదని, ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజు నియంత్రణకు కమిటీని నియమించాలనే నిబంధనను ప్రభుత్వం అమలు చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ హైదరాబాద్‌కు చెందిన 'హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్ట్' అధ్యక్షుడు కీతినీడి అఖిల్ శ్రీ గురు తేజ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై బుధవారం చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది.

వివరాలు 2లో..



# ఢిల్లీకి ఎందుకు?

## హాట్ టాపిక్‌గా బీజేపీ ఎమ్మెల్యేల టూర్

- రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై చర్చిస్తారా?
- 'మహా'ఫలితాలు రాగానే ఈ భేటీ ఎందుకు?
- పొత్తు అంశాలపై మాట్లాడేందుకు పిలిచారా?
- అంతర్గత విభేదాలపై డిస్కస్ చేస్తారా..?
- ప్రధాని నరేంద్ర మోదీ దిశానిర్దేశంపై చర్చ

హైదరాబాద్: బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎంపీలు హస్తిన బాట పట్టడం హాట్ టాపిక్‌గా మారింది. అందరినీ ఏక బిగిన ఢిల్లీకి పిలిచి ఏం చర్చించబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉండగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రస్తుతం కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన స్థానంలో వేరొకరిని నియమించాల్సి ఉంది. ఈ స్థానం కోసం డీకే అరుణ, రఘునందన్ రావు, ఈటల, అర్వింద్ పోటీపడుతున్నట్టు ప్రచారంలో ఉంది. అయితే ఎవరిని నియమించాలనే అంశంపై ఏకాభిప్రాయం కోసం వీళ్లను పిలిచి ఉంటారా..? అనే చర్చ కూడా నడుస్తోంది. ఇదిలా ఉండగా..




## మోదీ, అమిత్ షా చెప్పినోళ్లే సీఎం..

### ఇందులో నాదేం లేదు

:మహారాష్ట్రకు కాబోయే ముఖ్యమంత్రి ఎవరు.. ఈ ప్రశ్న ప్రస్తుతం ఉన్న ఆపద్ధర్మ సీఎం షిండేను అడిగితే.. ఆయన చెప్పిన సమాధానం సంచలనంగా మారింది. బీజేపీ, శివసేన షిండే, అజిత్ పవార్ ఎన్సీపీ వర్గానికి చెందిన మూడు పార్టీలు..

వివరాలు 2లో..



## ప్రభుత్వానికి ఎందుకంత భయం?

- ప్రజాప్రతినిధుల అరెస్టులు దుర్మార్గం
- మాజీ మంత్రి హరీశ్‌రావు ట్వీట్

పజాప్రతినిధుల అక్రమ అరె స్టులు దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మాగనూరు జెడ్పీహెచ్ ఎస్‌లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..

## మాతో టచ్‌లోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- కేటీఆర్ భ్రమల్లో బతుకుతుండు
- సీఎంపై అడ్డగోలు మాట్లాడుతుండు
- మేం సమష్టి నిర్ణయాలే తీసుకుంటున్నం
- రైతు భరోసా విధివిధానాలపై త్వరలో క్లారిటీ
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క




బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా తమ పార్టీతో టచ్ లో ఉన్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేటీఆర్ భ్రమల్లో బతుకుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇవాళ గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో.. ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని పట్టుకొని కేటీఆర్

వివరాలు 2లో..

## మోదీతో అరగంటసేపు పవన్ భేటీ..

- పార్లమెంట్ లోని ప్రధాని కార్యాలయంలో భేటీ
- ఏపీకి సంబంధించిన కీలక అంశాలపై చర్చ
- డిప్యూటీ సీఎం అయిన తర్వాత తొలిసారి మోదీని కలిసిన పవన్
- ప్రధానితో సమావేశంపై పవన్ కల్యాణ్ స్పందన
- పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటన
- ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశం
- ప్రధాని ఎంతో విలువైన సమయాన్ని కేటాయించారన్న పవన్

వివరాలు 2లో..



## వారంతా జైలుకు వెళ్లడం ఖాయం



- సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్ అరెస్టును స్వాగతించిన ఆర్ఆర్ఆర్
- కస్టడీలో తనను హింసించిన వారంతా జైలుకు వెళ్లడం ఖాయమని వ్యాఖ్య
- సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ విదేశాలకు పారిపోకుండా లుకౌట్ నోటీసులు ఇవ్వాలని సూచన

వివరాలు 2లో..

## ప్రధాని మోదీని కలిసిన తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు

- మోదీని కలిసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్
- మోదీతో కాసేపు ముచ్చటించిన ప్రజాప్రతినిధులు
- రాజాసింగ్ భుజం తట్టిన ప్రధాని మోదీ

వివరాలు 2లో..



## చెరువులపై పర్యవేక్షణ మాదే




- అప్పటి వరకు హైదరాబాద్ చెరువుల పరిరక్షణ మాదే: హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను నిర్ధారించే వరకు పర్యవేక్షణ తమదేనన్న హైకోర్టు
- ఇప్పటి వరకు పలు చెరువులకు నోటిఫికేషన్లు జారీ చేశామన్న హెచ్ఎండీఏ
- తదుపరి విచారణ డిసెంబర్ 30కి వాయిదా వేసిన హైకోర్టు

వివరాలు 2లో..

## తొందరపడి దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

- గుంటూరు, బాపట్ల జిల్లాల్లో మంత్రి నాదెండ్ల పర్యటన
- కల్లాల వద్దే ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యమని స్పష్టీకరణ
- రవాణా, గోనె సంచులు, కూలీలు కొరత లేకుండా చర్యలు చేపడుతున్నట్టు వివరణ




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహారం మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు గుంటూరు, బాపట్ల జిల్లాల్లో పర్యటించారు. మంగళగిరి నియోజకవర్గం చిర్రావూరు, గుండె మెడ, దుగ్గిరాల మండలం

వివరాలు 2లో..

## అదానీ దేశం పరువు తీస్తే... జగన్ రాష్ట్ర పరువు తీశారు



- రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసిన షర్మిల
- జగన్-అదానీ విద్యుత్ డీల్ పై విచారణ చేయించాలని విజ్ఞప్తి
- డీల్ రద్దు చేయాలని డిమాండ్

వివరాలు 2లో..

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేడు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసి జగన్-అదానీ విద్యుత్ డీల్ పై వినతి పత్రం అందించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్

## సర్వే చేసి సరిహద్దులు గుర్తించే వరకు నిర్మాణాలు వద్దు

- మాదాపూర్‌లోని ఈదులకుంట చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్
- చెరువు శిఖాన్ని పూడ్చేసి నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించిన రంగనాథ్
- చెరువులోకి నీరు వచ్చే నాలాను దారి మళ్లించినట్లు గుర్తించిన కమిషనర్

వివరాలు 2లో..



# ఢిల్లీకి ఎందుకు? హాట్ టాపిక్‌గా బీజేపీ ఎమ్మెల్యేల హస్తిన టూర్

- మొదటి పేజి తరువాయి

సంకీర్ణ ప్రభుత్వాలే ఏర్పడుతున్న ప్రస్తుత తరుణంలో తెలంగాణలో పొత్తుల అంశంపై చర్చించేందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పిలిచారా..? అనే చర్చ నడుస్తోంది. మహారాష్ట్ర ఎన్నికల్లో సానుకూల ఫలితాలు రావడంతో బీజేపీ అధినాయకత్వం రంగంలోకి దిగడం హాట్ టాపక్ గా మారింది. సంకీర్ణాలతో ముందుకు పోవాలని భావిస్తే బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పొత్తు ఉంటుందా? అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఉప్పు నిప్పులా మెదిగిలిన రెండు పార్టీలు.. క్రమంగా చేరువవుతున్నాయనే వాదన ఉంది. ఈ విషయాలను చర్చించేందుకు ఢిల్లీకి పిలిచినట్టు కూడా మరో వైపు చర్చ సాగుతోంది. రాష్ట్ర బీజేపీలో గత కొంత కాలంగా సమన్వయం కొరవడింది. క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పుకొంటున్న కాషాయపార్టీ గాడి తప్పుతోందని పత్రికల్లో, టీవీల్లో కథనాలు వస్తున్నాయి. వాటిని చక్కదిద్దే విషయాన్ని కూడా అధినాయకత్వం మాట్లాడుతుందనే వాదన ఉంది.

**తెలంగాణలో వ్యూహమేంటి..?**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతోంది. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలంటే ఏం చేయాలి..? ఎలా ముందుకు వెళ్లాలి.. ఎవరిని కలుపుకొని వెళ్లాలి.. ప్లస్ ఏంటి..? మైనస్ ఏంటి..? అనే అంశాపై దిశానిర్దేశం చేసేందుకు పిలిచారనీ అంటున్నారు. ఎలాంటి స్టాండ్ తీసుకోవాలి..? మిత్రులెవరు..? శత్రులెవరు..? అనే దానిపై ఈ సమావేశంలో అధినాయకత్వం క్లారిటీ ఇస్తుందనే చర్చ ఉంది.

**వార్నింగ్ ఇస్తుందా..?**

తెలంగాణ బీజేపీలో లుకలుకలున్నాయనేది బహిరంగ రహస్యం. ముఖ్యంగా ఎమ్మెల్యేలు, ఎంపీల మధ్య సమన్వయం కొరవడింది. నేతల మధ్య చాలా గ్యాప్ ఉంది. గత కొంత కాలంగా ఎంపీ ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్న తీరుపై నివేదికలు తెప్పించుకున్న అధినాయకత్వం స్వయంగా రంగంలోకి దిగిందని తెలుస్తోంది. పార్టీలో క్రమశిక్షణ గాడి తప్పుతుండటంతో అందరినీ కూర్చోబెట్టి క్లాస్ ఇస్తుందని తెలుస్తోంది. గీత దాటిన వారికి సీరియస్ వార్నింగ్ ఇచ్చేందుకు డైరెక్టుగా ప్రధాని నరేంద్ర మోదీయే రంగంలోకి దిగారని తెలుస్తోంది.

# పిల్లలు చనిపోతే కానీ స్పందించరా..?

- మొదటి పేజి తరువాయి

పిటిషనర్ తరఫున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తరచూ మధ్యాహ్న భోజనం వికటిస్తున్నదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మాగనూర్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో ఈ నెల 20న 50 మంది, 24న 70, 26న 27 మంది చొప్పున అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. కరీంగనర్ జిల్లా గంగాధరలో కూడా 24న 20 మంది స్టూడెంట్స్ ఆస్పత్రి పాలయ్యారని వివరించారు.జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 షెడ్యూల్ 2 ప్రకారం నాణ్యత, పోషకాహార ప్రమాణాలు పాటించి, మధ్యాహ్న భోజనం ఇచ్చేలా రాష్ట్ర సర్కారుకు ఆదేశాలు జారీ చేయాలని కోర్టును కోరారు.

**చర్యలపై రిపోర్ట్ ఇవ్వండి**

ఏజీ వచ్చి వివరణ ఇవ్వాలంటూ విచారణను కోర్టు 10 నిమిషాలపాటు వాయిదా వేసింది. అడిషనల్ అడ్వొకేట్ జనరల్ మహ్మద్ ఇమ్రాన్‌ఖాన్ విచారణకు వచ్చి లంచ్ బ్రేక్ తర్వాత వివరాలు ఇస్తామని చెప్పడంతో డివిజన్ బెంచ్ అంగీకరించింది. లంచ్ బ్రేక్ తర్వాత ఏఏజీ ఖాన్ వాదనలు వినిపించారు. "చిన్నారులే రాష్ట్ర భవిష్యత్తు. వాళ్లను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఈ నెల 20న ఉప్మా తిన్న కారణంగా స్టూడెంట్స్ అనారోగ్యానికి గురయ్యారు. ఫుడ్ పాయిజన్ ఘటనలపై సీరియస్ చర్యలు తీసుకుంటాం. హెచ్ఎం సహా బాధ్యులపై సస్పెన్షన్‌కు వెనుకాడం. విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కానివ్వబోం" అని తెలిపారు. ఫుడ్ పాయిజన్ ఘటనలపై సమగ్ర వివరాలతో కౌంటర్ వేస్తామని చెప్పారు. ఇందుకు రెండు రోజుల సమయం కావాలని కోరారు. వాదనల తర్వాత హైకోర్టు.. ప్రతీ జిల్లాకు ఓ శాంపిల్ చొప్పున సేకరించి ల్యాబ్ టెస్టింగ్‌కు పంపాలని మహిళా అభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ కమిషనర్, ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ డైరెక్టర్‌ను ఆదేశించింది. షెడ్యూల్ 2 ప్రకారం నాణ్యత, పోషక విలువను పరిశీలించాలని, ఫుడ్ పాయిజన్ ఘటనలపై తీసుకున్న చర్యలు వివరించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని ఆదేశించింది. విచారణను వచ్చే నెల 2వ తేదీకి వాయిదా వేసింది.

**వారంలో రిపోర్ట్ ఇవ్వండి**

పిల్లలు చనిపోతే తప్ప స్పందించరా? అని అధికారులను హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ వ్యవహారంపై సీరియస్‌గా లేనట్టు అనిపిస్తున్నదని వ్యాఖ్యానించింది. "ఫుడ్ పాయిజన్‌తో ఎంత మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు? అధికారులు ఏం చేశారు? బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారు?" అనే పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించింది. ఇందుకు వారం సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరగా, కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. జిల్లా కేంద్రంలో ఉండే అధికారిని సంప్రదించి వివరాలు సేకరించడానికి వారం వ్యవధి ఎందుకని ప్రశ్నించింది. "మాగనూర్ ఏమన్నా రిమోట్ ప్రాంతమా? డీఈవోకు సెల్‌ఫోన్ లేదా?" అని మండిపడింది. పిల్లలకు ఇచ్చే భోజనం విషాహారంగా మారుతుంటే మనుషులుగానైనా స్పందించాలి కదా? అని వ్యాఖ్యానించింది. "హైకోర్టు ఆదేశాలు ఇస్తేనే అధికారులు పనిచేస్తారా? వారికి కూడా పిల్లలున్నారు కదా! మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే 5 నిమిషాల్లో హాజరవుతారు" అని సీరియస్ అయింది. తమకే అధికారం ఇస్తే డీఈవోను సస్పెండ్ చేస్తామంది.

# మోదీ, అమిత్ షా చెప్పినోళ్లే సీఎం..

- మొదటి పేజి తరువాయి

మహాయుతి కూటమిగా ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన సంగతి తెలిసిందే. గెలుపులో ఈ మూడు పార్టీల పాత్ర ఉంది.. ఈ క్రమంలోనే సీఎం ఎవరనే ప్రశ్న తలెత్తింది. దీనికి ఏక్ నాథ్ షిండే సమాధానం ఇలా ఉంది..ప్రధాని మోదీ, అమిత్ షా ఎవరి పేరు చెబితే వాళ్లే సీఎం అవుతారు.. వాళ్ల నిర్ణయమే ఫైనల్ అని షిండే కుండబద్ధలు కొట్టారు. సీఎం రేసులో షిండే లేరా అంటే మాత్రం ఆయన సమాధానం దాటవేశారు. బీజేపీ నిర్ణయమే ఫైనల్.. వాళ్లు చెప్పింది వింటానని షిండే స్పష్టం చేశారు. దీంతో మహారాష్ట్రకు కాబోయే సీఎం బీజేపీకి చెందిన మాజీ సీఎం ఫడ్నవీస్ అనే ప్రచారం మరింత జోరుగా సాగుతుంది.మహారాష్ట్ర ముఖ్యమంత్రి పీఠంపై ఏక్ నాథ్ షిండే ఆశలు వదిలేసుకున్నారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల అనంతరం, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాక బుధవారం ఆయన తొలిసారి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా షిండే నిర్వేదంతో మాట్లాడారు. తనకు తాను ముఖ్యమంత్రినని ఎప్పుడూ భావించలేదని, ఒక సామాన్య కార్తకర్తలానే ఎన్నికల్లో విజయం కోసం కష్టపడ్డానని ఆయన చెప్పుకొచ్చారు.మహారాష్ట్రకు కాబోయే ముఖ్యమంత్రి ఎవరనే నిర్ణయాన్ని ఎన్డీయేకు నాయకత్వం వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి వదిలేశానని, ఆయన నిర్ణయమే శిరోధార్యమని షిండే స్పష్టం చేశారు. మోదీ, అమిత్ షా ఎవరిని ముఖ్యమంత్రిగా ప్రకటించినా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. తాను ఇందుకు ఏమాత్రం చింతించడం లేదని ఆయన చెప్పారు. మహాయుతిలో చీలిక తీసుకురావడానికి తాను ఎంత మాత్రం సిద్ధంగా లేనని షిండే స్పష్టం చేశారు.

షిండే చేసిన ఈ వ్యాఖ్యలు తాను ముఖ్యమంత్రి పదవి రేసు నుంచి తప్పుకుంటున్నట్టు చెప్పకనే చెబుతున్నాయి. ఫడ్నవీస్ కు ఢిల్లీ నుంచి కబురు రావడంతో ఆయన హస్తినకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. షిండే, అజిత్ పవార్ కూడా గురువారం ఉదయానికి హస్తినకు చేరుకుంటారు. ఈ ముగ్గురినీ పక్కన పెట్టుకునే మహారాష్ట్ర సీఎం ఎవరనే విషయంపై ఎన్డీయే గురువారం నాడు కీలక ప్రకటన చేయనుందని తెలిసింది.

# మాతో టచ్‌లోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

- మొదటి పేజి తరువాయి

అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్లపై సైతం ఆయన అదే విధంగా మాట్లాడుతున్నారని చెప్పారు. వీటివల్ల ఆయన మైండ్ సెట్‌ను మనం అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్.. అసెంబ్లీకి వచ్చి తన రోల్ ప్లే చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని మంత్రుల మధ్య అభిప్రాయ భేదాలు లేవని చెప్పారు. తమవి అన్ని ఉమ్మడి నిర్ణయాలేనని ఆయన స్పష్టం చేశారు. కొత్త నేతలు వచ్చినప్పుడు కొన్ని రోజులు పాత, కొత్త సమస్యలు ఉంటాయని తెలిపారు.

సుదీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పెకలించడం ఎవరి తరమూ కాదన్నారు. గతేడాది చివరల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని, ఈ ఎన్నికల్లో ఓటరు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాదని చెప్పారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిందన్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ప్రతిపక్షానికి పరిమితం చేశారని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల్లో హామీల్లో ఒకటైన రైతు భరోసా పై ప్రభుత్వం మంత్రి వర్గం ఉప సంఘంతో కసరత్తు చేస్తుందని, రైతు భరోసా విధివిధానాలు ఏంటనేది త్వరలో క్లారిటీ ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రైతు రుణమాఫీ హామీ అమలు చేశామని, మిగిలిపోయిన వారందరికి రుణమాఫీ చేసి జరుగుతుందన్నారు. రైతు భరోసా, రుణమాఫీపై ప్రతిపక్షాలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. రుణమాఫీ చేస్తామని గతంలో బీఆర్ఎస్ ప్రజలను మోసం చేసిందన్నారు. తమది రైతు ప్రభుత్వమని, రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, తాము అర్హులైన పేదలకు త్వరలో రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. దేశ వ్యాప్తంగా బీజేపీ డౌన్ ఫాల్ స్టార్ట్ అయిందని, కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగుతుందని భట్టి అన్నారు. కాంగ్రెస్ పార్టీ జార ండ్ లో గెలిచిందని, కర్ణాటకలో గెలిచిందని, కేరళలో గెలిచారని, వెస్ట్ బెంగాల్ లో గెలిచారని, మధ్య ప్రదేశ్ లో గెలిచారని, ఒక మహారాష్ట్రలో ఓడిపోయిందే చూపిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 57వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఫుడ్ పాయిజన్ ఘటనలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# అదానీ దేశం పరువు తీస్తే... జగన్ రాష్ట్ర పరువు తీశారు

- మొదటి పేజి తరువాయి

కొనుగోళ్లు, రూ.1,750 కోట్ల ముడుపుల వ్యవహారంపై విచారణ జరిపించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని గవర్నర్ ను కోరారు. ఈ విద్యుత్ డీల్... అదానీకి లాభం-రాష్ట్ర ప్రజలకు పెనుభారం అని షర్మిల అభివర్ణించారు. ప్రపంచం మొత్తం ఈ ముడుపుల గురించే చర్చించుకుంటోందని, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రం పరువుపోయిందని షర్మిల పేర్కొన్నారు. అదానీ దేశం పరువు తీస్తే, జగన్ రాష్ట్ర పరువు తీశారని విమర్శించారు. ఈ స్కాంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలని జాతీయ కాంగ్రెస్ కోరిందని, రాష్ట్రంలో కూడా దీనిపై దర్యాప్తు చేయాలని, అదానీతో ఒప్పందాన్ని రద్దు చేయాలని ఏపీసీసీ డిమాండ్ చేస్తోందని షర్మిల స్పష్టం చేశారు. "ఒక యూనిట్ రూ.1.99కి లభ్యమయ్యే విద్యుత్ ను రూ.2.49కి కొనుగోలు చేశారు. ఈ ధరకు అన్ని చార్జీలు కలిపితే ఒక యూనిట్ విద్యుత్ ధర రూ.5 దాటిపోతుంది. ఈ ధర ప్రకారం పాతికేళ్లకు ఒప్పందం కుదుర్చుకున్నారంటే... ఈ తరాన్ని మాత్రమే కాదు, రాబోయే తరాన్ని కూడా తాకట్టు పెట్టినట్టే... లక్షల కోట్ల ప్రజల సొమ్మును అదానీకి దోచిపెట్టినట్టే! ఇదో పెద్ద స్కాం అంటూ నాడు విపక్షంలో ఉన్న టీడీపీ ఆందోళనలు కూడా చేసింది. ఆ ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేసింది. కానీ, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాత్రం టీడీపీ ఆ డీల్ గురించి మౌనం దాల్చింది. జగన్-అదానీ డీల్ పై ఎందుకు సైలెంట్ అయ్యారని చంద్రబాబును అడుగుతున్నా. ఎవరికి భయపడుతున్నారు... అదానీకా, మోదీకా? చర్యలకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారు? అదానీతో ఏమైనా ములాఖత్ అయ్యారా?" అంటూ షర్మిల ప్రశ్నించారు.

# తొందరపడి దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు

- మొదటి పేజి తరువాయి

గోదవర్రు, తెనాలి నియోజకవర్గం వల్లభాపురం మున్నంగి, వేమూరు నియోజకవర్గం కొల్లూరు, ఈపూరు, కాప్రా, జంపని గ్రామాల్లో రోడ్డు వెంబడి ధాన్యం ఆరబోసిన రైతులతో మంత్రి మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

తొందరపడి దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని సూచించారు. కల్లాల వద్దే ధాన్యం కొనుగోలు చేస్తున్నామని... రవాణా నిమిత్తం లారీలు, గోనె సంచులు, కూలీలు కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అనంతరం తెనాలి క్యాంప్ కార్యాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియా సమావేశం లో మాట్లాడారు.

"ప్రతి జిల్లా నుంచి వచ్చిన సమాచారం మేరకు రైతుకు భరోసా నింపేందుకు అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. గత ప్రభుత్వంలో ఇదే మిల్లుకి అమ్మాలని రైతులకు నిబంధన ఉండేది... ఆ నిబంధన తొలగిస్తూ రైతులకు నచ్చిన మిల్లుకు ధాన్యం అమ్ముకునే సౌకర్యం కల్పించాం.

ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.1,100 కోట్ల మేర ధాన్యం కొనుగోలు చేశాం. గత సంవత్సరం గత ప్రభుత్వం చేసిన కొనుగోలుతో పోల్చుకుంటే 100 శాతం కొనుగోలు పెరిగింది. రైతు నుంచి ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే 24 గంటల నుంచి 30 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమవుతుంది. కల్లాల వద్ద రైతు నుంచి ధాన్యం కొనుగోలు కోసం లారీలు,గోతాలు, హమాలీలు కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించాం. గతంలో జీపీఎస్ విధానం ఉండేది. ఎక్కడైతే జీపీఎస్ విధానం ఉందో ఆ నిబంధనను కూడా తొలగించమని చెప్పాం. ఐదు జిల్లాల్లో వాతావరణ ఇబ్బందులు కారణంగా జీపీఎస్ తో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని, రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో ఆదేశాలు ఇచ్చాం. అనేక ప్రాంతాల నుంచి వచ్చిన సమాచారం మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ అద్భుతంగా జరుగుతుంది. ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే రైతు ఖాతాలో నగదు జమ కావడంతో రైతులు చాలా ఆనందంగా ఉన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో ధాన్యం కొనుగోలుపై రైతులకు మేలు జరిగేందుకు అనేక సంస్కరణలు చేశారు. రైతులు తమ మొబైల్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(%ా×%) ఉపయోగించి వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్మకం జరపవచ్చు. ఎప్పుడు అమ్ముకోవాలో కూడా తానే నిర్ణయించుకోవచ్చు... నమ్మకంతో ప్రభుత్వానికి ధాన్యం అమ్మి రైతులు మద్దతు ధర పొందాలి" అని సూచించారు.

## మోదీతో అరగంటసేపు పవన్ భేటీ..

ప్రధాని మోదీతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటి ముగిసింది. పార్లమెంట్ లోని ప్రధాని కార్యాలయంలో వీరి సమావేశం దాదాపు అరగంట సేపు కొనసాగింది. ఏపీకి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధానితో పవన్ చర్చించినట్టు సమాచారం. డిప్యూటీ సీఎంగా

బాధ్యతలను స్వీకరించిన తర్వాత తొలిసారి మోదీని పవన్ కలవడంతో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. మోదీతో సమావేశం ముగిసిన తర్వాత... పవన్ తో బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి భేటీ అయ్యారు. అనంతరం పవన్ ను టీడీపీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి కలిశారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీలో వరుస సమావేశాలతో బిజీబిజీగా గడిపారు. ప్రధాని నరేంద్ర మోదీని కూడా పవన్ కలిశారు. ప్రధానితో సమావేశంపై ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. ఊపిరి సలపనంత బిజీ షెడ్యూల్ లోనూ ప్రధాని ఎంతో విలువైన సమయాన్ని తమ కోసం కేటాయించారని, అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. "ప్రధాని మోదీని నేను మొదటిసారిగా గాంధీనగర్ లో కలిశాను. అప్పటి నుంచి ఇప్పటివరకు కూడా ఆయనతో ప్రతి సమావేశం ఎంతో సుహృద్భావ వాతావరణంలో జరిగేది. ప్రతి సమావేశం తర్వాత కూడా ఆయన పట్ల ఆరాధనా భావం కలిగేది. దేశం పట్ల ఆయన ప్రేమ, నిబద్ధత నిజంగా స్ఫూర్తిదాయకం" అని పవన్ కల్యాణ్ వివరించారు.

## వారంతా జైలుకు వెళ్లడం ఖాయం

:ఏపీ సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఈ అరెస్టుపై ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు స్పందించారు. విజయ్‌పాల్ అరెస్టును స్వాగతించిన ఆర్ఆర్ఆర్... కస్టడీలో తనను హింసించిన వారంతా జైలుకు వెళ్లడం ఖాయమని తెలిపారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణరాజు సీఐడీ మాజీ బాస్ సునీల్ కుమార్ విదేశాలకు పారిపోకుండా లుకౌట్ నోటీసులు ఇవ్వాలని సూచించారు. కాగా, ఆర్ఆర్ఆర్‌ను కస్టడీలో వేధించిన కేసులో మంగళవారం విజయ్‌పాల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి ఆయన ఒంగోలు తాలుకా పీఎస్‌లోనే ఉన్నారు. ఈరోజు ఆయన్ను గుంటూరు తరలించనున్నారు. నగరపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించి, గుంటూరు కోర్టులో హాజరుపరిచేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు విజయ్‌పాల్ బెయిల్ పిటిషన్‌ను ఇటీవల సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే.

## ప్రభుత్వానికి ఎందుకంత భయం?

విద్యార్థులను పరామర్శించేందుకు వెళ్తారనే నెపంతో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితోపాటు బీఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్టు చేయడంపై ఫైర్ అయ్యారు. పాఠశాలలు సందర్శించడానికి వెళ్తే ప్రభుత్వానికి ఎందుకంత భయం? పురుగులన్నం మాకొద్దంటూ విద్యార్థులు రోడ్డెక్కి నినదిస్తుంటే చీమ కుట్టినట్లైనా లేదా? విద్యార్థులకు మంచి భోజనం కూడా పెట్టని దీన స్థితిలో ఈ ప్రభుత్వం ఉందా? అప్రజ్యాస్వామిక విధానాలు విడనాడాలని, అరెస్టు చేసిన చిట్టెం రామ్మోహన్ రెడ్డి, తమ పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేస్తున్నం. వంత్.. ప్రతిపక్షాల గొంతు నొక్కడం కాదు.. ఫుడ్ పాయిజన్ వల్ల ఆస్పత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించండి. ఇలాంటి ఘటనలు రిపీట్‌కాకుండా చూసుకోవాలి' అని సూచించారు.

## మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలి...

మహారాష్ట్రలో తదుపరి ముఖ్యమంత్రిపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ క్రమంలో శివసేన (యూటీబీ) నేత, ఎంపీ సంజయ్‌రౌత్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ గడువు ముగిసినప్పటికీ మహాయుతి కూటమి కొత్త ప్రభుత్వ ఏర్పాటులో విఫలమైందంటూ మండిపడ్డారు. ఇప్పటి వరకూ సీఎం ఎవరు అనేది నిర్ణయించలేకపోయింది. వెంటనే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన డిమాండ్ చేశారు. "ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి భారీ మెజారిటీ సాధించింది. మంగళవారం (నవంబర్ 26)తో అసెంబ్లీ గడువు ముగిసింది. అయినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. ఇప్పటి వరకూ సీఎం ఎవరో కూడా నిర్ణయం తీసుకోలేదు. అలాంటప్పుడు ప్రభుత్వం ఏర్పాటు ఎలా సాధ్యమవుతుంది. శాసనసభ పదవీకాలం ఈ నెల 26తో ముగిసింది కనుక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి" అని సంజయ్‌రౌత్ అన్నారు.

ఇదిలాఉంటే.. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి బంపర్ మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గాను ఈ కూటమి 230 స్థానాలను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 132, శివసేన 57, ఎన్‌సీపీ 41 స్థానాలు గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వ ఏర్పాటు కోసం మంగళవారం సీఎం ఏక్‌నాథ్ షిండే తన పదవికి రాజీనామా చేశారు. ఇప్పుడు ఢిల్లీ పెద్దలు మహారాష్ట్ర తదుపరి సీఎంను నిర్ణయించడం కోసం తర్జనభర్జన పడుతున్నారు.

## ప్రధాని మోదీని కలిసిన తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు

:ప్రధాని నరేంద్రమోదీని తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కలిశారు. వారితో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కూడా ఉన్నారు. వారు ప్రధాని మోదీకి శాలువా కప్పి సత్కరించారు. ఎంపీలను, ఎమ్మెల్యేలను ప్రధాని ఆప్యాయంగా పలకరించారు. వారితో వివిధ అంశాలపై మాట్లాడారు. ప్రధానిని కలిసిన వారిలో ఎంపీ లు డీకే అరుణ, ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ధర్మపురి అర్వింద్, కొండా విశ్వే శ్వర్ రెడ్డి, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు రాజాసింగ్, కాటిపల్లి వెంకటరమణారెడ్డి తదితరులు ఉన్నారు. మోదీ ఈ సందర్భంగా రాజాసింగ్‌ను తన దగ్గరకు పిలిచి భుజం తట్టారు.

## సర్వే చేసి సరిహద్దులు గుర్తించే వరకు నిర్మాణాలు వద్దు

ఈదులకుంటను సర్వే చేసి సరిహద్దులు గుర్తించే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చూడాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈరోజు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మాదాపూర్‌లోని ఈదులకుంట చెరువును ఆయన పరిశీలించారు. ఖానామెట్ గ్రామంలో 6.5 గుంటల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు శిఖాన్ని పూడ్చేసి కొంతమంది బిల్డర్లు నిర్మాణాలు చేపడుతున్నట్లు గుర్తించారు. చెరువులోకి నీరు వచ్చే నాలాను బిల్డర్లు దారి మళ్లించినట్లు గుర్తించారు.తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి అనుమతులు తీసుకున్నట్లు హైడ్రా కమిషనర్ గుర్తించారు. అక్రమంగా తీసుకున్న అనుమతులతోనే నిర్మాణాలు చేపట్టినట్లు కమిషనర్ రంగనాథ్ గుర్తించారు. ఈ క్రమంలో అక్కడ సర్వే పూర్తయ్యే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

### చెరువులపై పర్యవేక్షణ మాదే

హెచ్ఎండీఏ పరిధిలోని చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను నిర్ధారించే వరకు హైదరాబాద్‌లోని చెరువుల పర్యవేక్షణ బాధ్యత తమదేనని తెలంగాణ హైకోర్టు స్పషం చేసింది. నగరంలోని అన్ని చెరువుల పర్యవేక్షణ తమదేనని తెలిపింది. రామమ్మ చెరువు బఫర్ జోన్‌లో నిర్మాణాలు జరగకుండా చూడాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. మరోవైపు, హెచ్ఎండీఏ పరిధిలో 3,532 చెరువులు ఉన్నాయని గత జులైలో విచారణ సందర్భంగా ప్రభుత్వం తెలిపింది. వాటికి బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించాలని హైకోర్టు ఆదేశించింది.

రామమ్మ చెరువు బఫర్ జోన్‌పై విచారణ సందర్భంగా హెచ్ఎండీఏ కమిషనర్ విచారణకు హాజరయ్యారు. ఇప్పటి వరకు 2,793 చెరువులకు ప్రాథమిక నోటిఫికేషన్లు జారీ చేశామని, 530 చెరువులకు తుది నోటిఫికేషన్లు జారీ అయ్యాయని తెలిపారు. తదుపరి విచారణను డిసెంబర్ 30కి వాయిదా వేసింది. ఆ లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

# రాయపూడి జైకర్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాసనగర్ వాస్తవ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాయపూడి జైకర్ మృతి బాధాకరమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు పేర్కొన్నారు ఆయన మృతి పట్ల ఒక ప్రకటనలో మాజీ ఎంపీ నామ సంతాపం తెలిపారు. తెలుగుదేశం పార్టీలో అంకిత భావంతో పని చేస్తూ, ఖమ్మం టౌన్ పార్టీ కార్యదర్శిగా ప్రజాసేవలో చురుకుగా పాల్గొన్న ఆయన, స్ఫూర్తిదాయక నాయకుడిగా గుర్తింపు పొందారని నామ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుండి జైకర్ క్రమశిక్షణతో కూడిన నాయకత్వానికి ప్రతీకగా తుది శ్వాస వరకు కొనసాగారన్నారు. జైకర్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- భాజపా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ : ఏలే చంద్రశేఖర్



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబరు 27.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన మైసోళ్ళ రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న వెంటనే వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు 10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ప్రముఖ వ్యాపారవేత్త భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎలె చంద్రశేఖర్. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బందారపు లింగస్వామి, సీనియర్ నాయకులు దంతూరి సత్తయ్య గౌడ్, జిల్లా సభ్యత్వ ప్రముఖ రాచకొండ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్, ఉపసర్పంచ్ మైసోళ్ళ మత్స్యగిరి, బిజెపి మండల ఉపాధ్యక్షులు గంగాధారి దయాకర్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శివ, మండల మాజీ అధ్యక్షుడు మైసొల్ల రామ నర్సు, ఐడియా వెంకటేశం, మైసోళ్ళ యాదగిరి, మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన పిఎసిఎస్ డైరెక్టర్ గరిజాల కుమార్



నవంబర్ 27 (సి కె న్యూస్) చేగుంట : చేగుంట మండలం చిట్టోజిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన గడిల నాగరాజు కుటుంబానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ డైరెక్టర్ గరిజల కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిష్ట రాములు మెడిగల సుధాకర్ చిన్న బాల్ నరసింహులు రవి తదితరులు పాల్గొన్నారు

## వాజేడు మండలం ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ అధ్యక్షులుగా అరికెళ్ల సమ్మయ్య ఎన్నిక



సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ : మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్స్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈరోజు సమావేశాన్ని ఏర్పరచుకొని. వాజేడు మండల ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా పేరూరు గ్రామపంచాయతీకి చెందిన అరికెళ్ల సమ్మయ్యను అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శి తాటి రవి ( కొంగాల), ఉపాధ్యక్షులు యలం రాంబాబు ( కృష్ణాపురం) లను మండల కమిటీ ఏకగ్రీయంగా ఎన్నుకోవడం జరిగింది...అనంతరం ఎంపీడీవో విజయకు ఫీల్డ్ అసిస్టెంట్స్ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గొంది గౌరీబాబు, మాజీ అధ్యక్షులు ఆదినారాయణ, గాంధీ, అబ్బు శ్రీను, రామ కుమారి, రాంబాబు, జ్యోతి, సారా బాబు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

# రియా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ని ప్రారంభించిన మంత్రి వర్యులు పొంగులేటి



సికె న్యూస్ ప్రతినిధి: ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం ప్రముఖ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కొర్ర రమేష్ నాయక్ ఛైర్మన్ గా, నవీన్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ గా కొత్తగా నెలకొల్పిన రియా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సంస్థని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు హైదరాబాద్ నగరంలోని కాజాగూడ నందు సంస్థ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం ఇంటీరియర్ డిజైనింగ్స్, రియల్ ఎస్టేట్ మరియు ఫర్నిచర్ ని అందించడం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మన్లు మాజీ %గ్రూజ%లు , ఎంపిటిసిలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు, పాలేరు వాగు లను కబ్జా కోరుల నుండి కాపాడుకుందాం

జాదవ్ రమేష్ నాయక్ లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త




సికె న్యూస్ ప్రతినిధి మరిపెడ:
ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోవాలి ప్రకృతి వైపరిత్యాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త వహించాలి – జాదవ్ రమేష్ నాయక్ లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త
భవిష్యత్ లో మరల ప్రణ నష్టములు జరుగకుండా గౌరవ జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకోవాలి – జాదవ్ రమేష్ నాయక్ లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త
డోర్నకల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి ఆకేరు వాగు అలాగే పాలేరు వాగు ప్రవహిస్తూ ప్రతి సంవత్సరం డోర్నకల్ నియోజక వర్గానికి దుఃఖః దాయనిగా తయారవడం మనము గత రెండు సంవత్సరాల నుండి చూస్తూనే ఉన్నాం.
కిందటి ఏడాది పురుషోత్తమాయగూడెం దగ్గర వాగు ఉదృతంగా ప్రవహించి అక్కడే ఉన్న గంగా గుడి యొక్క శిఖరం పైనుంచి ప్రవహించడం, అలాగే బ్రిడ్జి దగ్గర ఉన్న శిలాఫలకం పై నుండి ప్రవహచడం జరిగింది అలాగే ఉగ్గంపల్లి శివారులో ఉన్న గంగమ్మ గుడి ప్రాంగణం ధ్వంసం అవ్వడం జరిగినది అలాగే పాలేరు వాగు పైన ఉన్న బ్రిడ్జి లు, వంతెనలు కొట్టుకు కోవడం వివిధ ప్రదేశాల్లో సృష్టించిన బీభత్సం మన కళ్ళ ముందు నుండి చెరిగిపోక ముందే ఈ ఏడాది వరదలు ఉదృతంగా ప్రవహించడం అందులో ఒక వ్యవసాయ శాస్త్రవేత్త అమాయక గిరిజన బిడ్డ మరిపెడ మండలం పురుషోత్తమయ గూడెం వద్ద వరదల్లో కొట్టుకొని వారి తండ్రి తో సహా జల సమాధి అవ్వడం జరిగినది ఇంత జరుగుతున్న కూడా డోర్నకల్ నియోజకవర్గంలో ప్రవహిస్తున్న ఈ రెండు వాగులకు ఇరువైపులా రైతులు వాగులు కబ్జా చేస్తున్న విషయం ప్రభుత్వాధికారులకు తెలిసినా కూడా వివిధ మండలాలకు సంబంధించిన రెవెన్యూ అధికారులు కానీ వారి పైన ఉన్న పై అధికారులు కానీ దీనిపైన ఎలాంటి సూచనలు ఎలాంటి దిశ నిర్దేశం ఇవ్వకపోవడం శోచనీయం.
డోర్నకల్ నియోజకవర్గంలో ప్రవహిస్తున్న ఈ రెండు వాగుల యొక్క అంచుల వెంబడి జెసిబి లు పెట్టి చదును చేసి వ్యవసాయ భూమిగా వాగులను మార్చుకుంటున్న విషయం నిన్న తానంచర్ల శివారు ఉన్న వాగు దగ్గర కనబడినది అని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త యాదవ్ రమేష్ నాయక్ పేర్కొన్నారు
ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఆపద వచ్చినప్పుడు దానిని ఎదుర్కోవడం కాకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఏరు యొక్క సరి హద్దులను నిశ్చయించి ప్రతి మండలంలో అక్కడ హద్దులు దాటి వచ్చే రైతుల మీద చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేసారు.
త్వరిత గతిన కబ్జా కు గురి అవుతున్న అకేరు, పాలేరు వగులను కాపాడాలని జిల్లా యంత్రాంగం కి విన్న విస్తున్నాము అని అలాగే తానం చర్ల వద్ద కోటియ తండా, వాల్య తండా, అజ్మీరా తండా లకు వెళ్ళడానికి తానం చర్ల నుండి వేయలసిన వంతెన పనులు త్వరిత గతిన మొదలు పెట్టాలి అని ప్రజల తరుపున లంబాడీల ఐక్య వేదిక తరుపున కోరుతున్నాము అని జాదవ్ రమేష్ నాయక్ తెలిపారు.

## ఏజెన్సీ లో నేతకాని కులానికి ఏజెన్సీ చట్టాలు వర్తింపజేయాలి.

- తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం మారుతి నేత.




సి కె న్యూస్/పినపాక నియోజకవర్గం నవంబర్ 27,ఏజెన్సీ లో పూర్వం నుండి నివసిస్తున్న మా నేతకాని కులస్తులకు ఏజెన్సీ చట్టాలు పూర్తి గా అమలు చేయాలని తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది దుర్గం మారుతి నేత రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం నాడు రాళ్ళ వాగు పెద్దమ్మ తల్లి గుడి వద్ద నేతకాని చైతన్య సభ ఆ సంఘం జిల్లా ఇంచార్జీ జాడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం మారుతి నేత మాట్లాడుతూ... ఏజెన్సి లో నివసిస్తున్న మా కులస్తులకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చట్టాలు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని, మా కులస్తులకు హక్కులు లేక భూమి పై, భుక్తి పై హక్కులు లేక జీవచ్ఛంలా బ్రతుకుతున్నారని, ఇకనైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తమ మొండి వైఖరిని , నిర్లక్ష్యాన్ని విడనాడాలని, మా కులస్తులకు, 1/70, పీసా చట్టాలు పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సీనియర్ నాయకులు దుర్గం రమణయ్య, కోట రాజలింగం మాట్లాడుతూ.. మా కులస్తులకు ఏజెన్సీ చట్టాలు వర్తింప చేయాలని, పూర్వం నుండి ఇక్కడే నివసిస్తున్నట్టు ఆధారాలు ఉన్నాయని కానీ మాకు చట్టాలు ఎందుకు వర్తిమజేయటం లేదో అర్థం కావడం లేదని , ఇకనైనా ప్రభుత్వాలు ఆలోచన చేయాలని మా కులస్తులకు హక్కులు కల్పించాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అలాగే ఈ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని మాట్లాడుతూ ఏజెన్సీ లో మనకు హక్కులు కావాలంటే ప్రజలందరు ఐక్యతతో ఉద్యమాలకు సిద్ధం కావాలని, ఇకనైనా సమిష్టి తితో ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... నేతకాని సమస్యలు పరిష్కారం కావాలంటే ఉద్యమాలే శరణ్యం అని, ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జ్ జాడి శ్రీనివాసరావు, జాడి పద్మ, కొండగుర్ల కోటేశ్వరరావు, దుర్గం కోటేశ్, రాష్ట్ర నాయకులు కాదు రాజు, జాడి నరేంద్ర, జాడి నాగరాజు, గంధర్ల నిత్యానంధం, పెగ నరేష్, తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం జిల్లా, మండల, గ్రామ నాయకులు, కుల పెద్దలు అందరూ పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు పోటు ప్రసాద్

- ఆయన అకాల మరణం బాధాకరం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి




సికె న్యూస్ ప్రతినిధి
ఖమ్మం : రాజకీయాల్లో నిబద్ధత కలిగిన నాయకుల్లో పోటు ప్రసాద్ ఒక్కరని ఆయన అకాల మరణం తనను కలిచి వేసిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీలో ప్రస్తుతం ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఉన్న ఆయన ఆ పార్టీ తరుపున అనేక ప్రజా సమస్యల పై పోరాడి విజయం సాధించారని కొనియాడారు. పోటు ప్రసాద్ మరణం సీపీఐ పార్టీతో పాటు ఆయన్ను అభిమానించే అన్ని వర్గాలకు లోటు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు.

# ముప్పారంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



సి కె న్యూస్ నవంబర్ 27 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్: ధర్మసాగర్ మండలంహనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపేల్లి అన్వేష్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయడంలో భాగంగా ప్రతి గ్రామ కమిటీ నిర్మాణంలో భాగంగా ముప్పారం గ్రామంలో గ్రామ కమిటీ వేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి , ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగలు పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆలోచన మేరకు ధర్మసాగర్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో గ్రామ కమిటీలను నిర్మాణం చేయడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు ముప్పారం గ్రామ కమిటీ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ ,గ్రామ కమిటీ...!
ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గోల్లపల్లి అనిల్ మాదిగ,
ప్రధాన కార్యదర్శి. చిట్యాల భారత్ మాదిగ
ఉపాధ్యక్షులు. కందుకూరి శ్రీనివాస్ మాదిగ, కందుకూరి ప్రభాకర్ మాదిగ, గొర్రె రఘువర్మ మాదిగ, సహాయ కార్యదర్శి కందుకూరి అజయ్ చెందర్ మాదిగ , కార్యవర్గ సభ్యులు కందుకూరి సంబరాజ్, కందుకూరి వెంకటస్వామి, చిట్యాల రమేష్, చిట్యాల గణేష్, చిట్యాల అజయ్,వస్కుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు...

- చతుర్విధ ప్రక్రియలు చేసి విద్యను బలోపేతానికి కృషి చేయాలి
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,
- విద్యార్థులకు వర్క్ బుక్కును పంపిణీ చేసిన
- ఐటీడీఏ పీవో బి. రాహుల్



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 27,** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థుల ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలు ఇంగ్లీషులో చదవడం రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేసి విద్య పరంగా విద్యార్థులు బలోపేతం కావడానికి ఐటీడీఏ పీవో బి. రాహుల్ పట్టుబట్టి ఈ ఉద్దీపకములు రూపొందించడం జరిగిందని దానిని ఉపాధ్యాయులు క్రమ పద్ధతిలో విద్యార్థులకు బోధించి గిరిజన విద్య బలోపేతం కావడానికి కృషి చేయాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నాడు మణుగూరు మండలంలోని గుట్ట మల్లారం గ్రామంలోని జిపిఎస్ పాఠశాలల్లో ఐటీడీఏ ద్వారా రూపొందించిన ఉద్దీపకము ఇంగ్లీష్, గణితం విద్యార్థుల వర్క్ బుక్ ను ఐటీడీఏ పీవో తో కలిసి విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలోని గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక వసతి సౌకర్యాలతో ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలు, గురుకుల పాఠశాల, కళాశాలలు నెలకొల్పిందని, ఈ సంవత్సరం ప్రైవేట్ కళాశాలకు పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిందని అన్నారు. గిరిజన విద్యార్థిని విద్యార్థుల విద్య బలోపేతం కావడానికి ఈ ఉద్దీపకములు ఎంతో ఉపకరిస్తాయని సంబంధిత ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్రతిరోజు పిల్లలకు వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ పీవో బి రాహుల్ మాట్లాడుతూ ముఖ్యంగా జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న పిల్లలు ఇంగ్లీషులో చదవడం రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయడంలో వెనుకబడుతున్నట్లు ఆకస్మిక తనిఖీలలో గ్రహించడం జరిగిందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే వంద రోజుల ప్రణాళిక ద్వారా ఈ ఉద్దీపకములు రూపొందించడం జరిగిందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఈ వర్క్ బుక్స్ ను రూపొందించామని గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు గుణకారాలు తీసివేతలు బాగాహారాలు వాటికి సంబంధించిన అంశాలను బొమ్మల ద్వారా రూపొందించామని, ఉపాధ్యాయులు విద్యార్థులకు బొమ్మల ఆధారంగా చదువుకొని దానిలోని కృత్యాలను చేసుకోవడానికి అనుకూలంగా శ్రద్ధతో బోధించడానికి వంద రోజుల ప్రణాళికను వీటిలో సూచించామని, గిరిజన విద్యార్థులు వీటిని పూర్తిస్థాయిలో నేర్చుకోవడం ద్వారా ప్రాథమిక స్థాయిలోని ఇంగ్లీష్ గణిత సామర్థ్యాలను నేర్చుకోవడంలో సఫలీకృతులు అవుతారని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జిపిఎస్ పాఠశాలల్లో 5,598 మంది చదువుతున్న విద్యార్థుల్లో విద్య ఊహించలేనంతగా లేకపోవడంతో విద్యార్థులు వెలుగు నింపేందుకే ఈ ఉద్దీపక పుస్తకం రూపొందించామని, ఈ ఉద్దీపకం పుస్తకం వలన విద్యార్థుల్లో దీపం వెలుగు నింపడానికి ఈ పుస్తకం పుట్టుకొచ్చిందని, డిడి ఎ టి డి ఓ కొంతమంది టీచర్లు సహకారంతో 10 రోజుల కష్ట ఫలితమే ఈ ఉద్దీప పుస్తకం అని విద్యార్థినీ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని విద్యను బలోపేతం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏటీడీఓ అశోక్ కుమార్, ఎంఈఓ స్వర్ణ జ్యోతి, ఎస్ సి ఆర్ పి గాంధీ, తాసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, హెచ్ఎం ముత్తయ్య, కార్యదర్శి దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

# కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని నీలాద్రిపేట గుత్తి కోయ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 27,** కరకగూడెం మండలం నీలాద్రి పేట వలస గిరిజన గుత్తికొయ గ్రామంలో బుధవారం నాడు కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను ఏర్పాటు చేశారు. ఆదర్శ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నీలాద్రి పేట గ్రామంలో నివసించే గ్రామస్తులకు దుస్తులు, బెడ్ షీట్స్, చాపలు, వాటర్ బాటిల్స్, డోర్ కర్టెన్స్, బ్యాగులను కరకగూడెం పోలీసులు అందించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే వలస గుత్తి కోయ గ్రామస్తులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం,అభివృద్ధి కొరకు పాటుపడాలనే ధ్యేయంతో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ లను నిర్వహించడం జరుగుతుందని ఏడూళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వర్లు తెలియజేశారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు.అభివృద్ధి నిరోధకులైన నిషేధిత సిపిఐ మావోయిస్టులకు ఎలాంటి సహాయ, సహకారాలు అందించకూడదని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు వారికి తెలియజేసి ఆ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడుళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు తో పాటు కరకగూడెం ఎస్సై రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# దివిస్ కంపెనీ సౌజన్యంతో స్కూల్ విద్యార్థులకు మెటీరియల్ అందజేత .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు.నవంబర్ 27 .**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో.

ఈరోజు దివిస్ కంపెనీ యాజమాన్యం సౌజన్యంతో 24 లక్షల 87.338 రూపాయల. సైన్సు ల్యాబ్ కు సంబంధించిన మెటీరియల్స్ ను 14 స్కూల్లలో చదువుతున్న విద్యార్థులకు దాదాపు 1617 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ మెటీరియల్స్ కంపెనీ సౌజన్యంతో అందజేసినారు.

ఈ కార్యక్రమంలో 14 స్కూల్ కి సంబంధించిన హెడ్మాస్టర్లు స్కూల్ లిస్టు ప్రకారం అందజేసినారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ మరియు శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ భాస్కర్ సార్ దివిస్ కంపెనీ సాయి కృష్ణ యజమాన్యం టీం ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు పై అక్రమ కట్టడాలు కాలనీవాసుల ఆందోళన



**నవంబర్ 27,( సీ కే న్యూస్)**

చేగుంట : చేగుంట మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్ జి ఓ కాలనీకి వెలనున్న రోడ్డును కబ్జా చేసి కాలనివాసులకు వెళ్లడానికి మరియు తమ వాహనాలకు రాక పోకలకు ఇబ్బంది ఏర్పడింది అని కాలనీ వాసులు తెలిపారు . వివరాలు ఇలా ఉన్నాయి,చేగుంట లో ఎన్ జి ఓ కాలనీ కి వెల్లే రోడ్డును దౌర్జన్యంగా ఒక వ్యాపారవేత్త లోకల్ లీడర్ల అండదండతో ఆక్రమించి మోరి పై అక్రమ నిర్మాణం ఇటీవల ఏర్పాటు చేశారు., ఇట్టి విషయం పై కాలనీ వాసులు పంచాయతీ ఈ ఓ (పంచాయతీ సెక్రటరీ ) కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రోడ్డును ఆక్రమించి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశారు.

పంచాయతీ సెక్రటరీ నరేష్ (ఈ ఓ )వివరణ కోరగా , గత పంచాయతీ ఈవోగా పనిచేసిన అధికారి అట్టి నిర్మాణానికి పర్మిషన్ ఇచ్చారు, ఇప్పుడు నేను కొత్తగా వచ్చాను దీని పైన ఎన్ జి ఓ కాలనీ వాసులు పిర్యాదు చేశారు, దీని పై తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారూ

# పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.- డిఎస్పీ సతీష్ కుమార్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 27,** పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యం లో పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు మెగా వైద్య శిబిరం ఏర్పాటు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసిజీ, గైనకాలజీ, బీపి,షుగర్, దంత సమస్యలు, కళ్ళ పరీక్షలు, ఆర్థోపెడిక్, యురాలాజీ, ఫిజియోతెరపి, గుండె సంభంధిత పరీక్షలు మరియు రక్త పరీక్షలు చేసే విధంగా నిపుణులైన వైద్యులు చేత ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నిత్యం శాంతి భద్రతల పరిరక్షణ తో పాటు,ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుంది అన్నారు.చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని, అందుమూలంగా పోలీసు అధికారులు మరియు సిబ్బంది యొక్క ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని అన్నారు. ఇటీవల జిల్లాలో కొంతమంది పోలీస్ అధికారులు సిబ్బంది అనారోగ్యాలతో బాధపడుతున్నారని దృష్టికి వచ్చి సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఆరోగ్యాల దృష్ట్యా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ,తాము అడగగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని కొనియాడారు.అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీ శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.మొత్తం 120 మంది సబ్ డివిజన్ పోలీస్ అధికారులు,సిబ్బంది ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో పాల్వంచ సిఐ వినయ్ కుమార్,ఎస్సైలు సుమన్,సురేష్, రాజశేఖర్, రాజేష్,యాయతి రాజు,జీవన్ రాజు,అశ్వారావుపేట సీఐ కరుణాకర్,వైద్య నిపుణులు ముక్కంటేశ్వర రావు, యుగంధర్ రెడ్డి,కోరా మరియు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3ను తెలంగాణ యూత్ డే గా ప్రకటించాలి

- తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగులకు 5 శాతం రిజర్వేషన్ సదుపాయం కల్పించాలి
- టి జె యస్ పార్టీ జిల్లా కన్వీనర్ భట్టు రాజేందర్



**సి కె న్యూస్ ప్రతినిధి:** తెలంగాణా రాష్ట్ర సాధన కోసం ఆత్మ బలిదానానికి పాల్పడ్డ విద్యార్థి శ్రీకాంతాచారిమరణం వెలకట్టలేని త్యాగం. వారు ఆత్మ బలిదానం చేసుకున్న డిసెంబర్ 3 ను తెలంగాణ యూత్ డే గా తెలంగాణ జనసమితి రాష్ట్ర యువజన విభాగం పిలుపు మేరకు ఖమ్మంలో డిసెంబర్ 3 న తెలంగాణ యూత్ డే కు సంబంధించి పోస్టర్ను విడుదల చేయడం జరిగింది.ఆత్మ బలిదానాల పునాదిపై ఏర్పడ్డ తెలంగాణాను గత పాలకులు 10 సంవత్సరాలుగా వారి ఆస్తులు పెంచుకొని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడి తెలంగాణ నినాదమైన నిధులు, నీళ్ళు, నియామకాలు ప్రక్కన పెట్టి వారు, వారి కుటుంబీకులు, బంధువులు సంపాదించుకోడానికే తెలంగాణ సాధించుకున్నామని భ్రమలో వున్నారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ సాధించాను అని చెప్పుకునే కే.సి.ఆర్. కుటుంబములో కాని, వారి బంధువులలో కాని ఏ ఒక్కరు ఆత్మ బలిదానానికి పాల్పడలేదని, అలాంటి కే.సి.ఆర్. మోసపూరిత వాగ్దానాలతో కాలం గడిపారన్నారు.

కాని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో 50 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కె దక్కుతుందన్నారు అధికారాన్ని కోల్పోయి, బి.ఆర్.యస్. నేతలు అన్ను మిన్ను లేకుండా నిరాధారమైన ఆరోపణలతో మైండ్ గేమ్ ఆడుతు వాస్తవాలను వక్రీకరించి తమ చేతకాని తనాన్ని హరీష్ రావు, కే.టి.ఆర్.లు కల్లు త్రాగిన కోతుల్లాగా ఎగురు తున్నారని, నిరుద్యోగులు వీరి దుశ్చర్యలను గమనిస్తున్నారని, అధికారం కోల్పోయి, ఇక ముందు అవకాశాలు రావనిగమనించి, అనునిత్యం గోబెల్ ప్రచారానికి పాల్పడడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

రేవంత్ రెడ్డి పరిపాలన లోపాలు వుంటే, ప్రతి పక్ష పార్టీగా సమర్ధవంతగా ఆ పాత్రను పోషించి పరిపాలన సజావుగా జరిగేటట్లు సలహాలు ఇస్తే ప్రజలు కూడా మిమ్ములను అభినందిస్తారు, విమర్శలు అతిగా చేయడం మూలంగా మీ హెరీదాను దిగజార్చుకున్నావరౌతారని

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించే సమయంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగులకు 5 శాతం రిజర్వేషన్ సదుపాయం కల్పించాలని డిసెంబర్ 3 న బషీర్ బాగ్, హైద్రాబాద్లో జరిగే యూత్ నాడు ప్రభుత్వం ప్రకటన ఆత్మ బలిదానానికి పాల్పడిన వారి ఆత్మ లకు శాంతి చేకూరాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిన పార్టీగా నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో టి జె యస్ పార్టీ ఖమ్మం జిల్లా యూత్ కన్వీనర్ భట్టు రాజేందర్ తో పాటు జ్వాలా వెంకటేశ్వర్లు, భూక్యా వెంకన్న, యోగి, త్రిపాఠి, అఖిల్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర...

అదనపు కలెక్టర్ వేణుగోపాల్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 27,** రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలు, మండల కేంద్రాల పరిధిలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధరతో పాటు బోనస్ కూడా అధికంగా లభిస్తుంది తెలిపారు. రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యంలో చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని, ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు....

# గులాబీ మయమైన భద్రాచలం.



- అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలబడేది బి.ఆర్.ఎస్.
- కెసిఆర్ చెప్పినట్టే కాంగ్రెస్, పాలనలో ప్రజల ఆగం.
- పాలన గాలికి వదిలేసి కెసిఆర్ కుటుంబాన్ని జైలుకు పంపించే విధంగా రేవంత్ పాలన..
- బీ . ఆర్. ఏస్ కు కేసులు జైలు, కొత్తవి కావు..
- భద్రాచల సమస్యలపై నిరంతరం పోరాడుతాం.
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి.
- జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 27,** భద్రాచలం పట్టణంలో బారాస మండల పార్టీ సమావేశం సందర్భంగా ముందుగా స్థానిక బ్రిడ్జి సెంటర్ నుండి సమావేశం జరిగే గుప్తా ఫంక్షన్ హాల్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు..

అంబేద్కర్ సెంటర్లో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం గుప్తా ఫంక్షన్ హాల్ లో భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆపోజిట్ సునీల్ కుమార్ అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది..

ఈ సమావేశంలో పాల్గొన్న రేగా కాంతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన గాలికి వదిలేసి కెసిఆర్ కుటుంబాన్ని జైల్లో పెట్టే విధంగా పాలన జరుగుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా సమస్యలపై ప్రజలకు ఇబ్బంది వస్తే తెలంగాణ భవన్ ప్రజల సమస్యలు పరిష్కరించే వేదికగా మారిందని అన్నారు బారాసా కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అని అన్నారు...

అనంతరం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని నేడు మాయమాటలు చెప్పిన ప్రభుత్వం అధికారం చేపట్టి రైతాంగాన్ని ప్రజలను మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని ప్రజా సమస్యల పై బి ఆర్ఎస్ శ్రేణులు పోరాడాలని పిలుపునిచ్చారు...

అనంతరం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో భవిష్యత్తులో ఎగిరేది గులాబీ జెండా అని అన్నారు.. గ్రామాల్లో పట్టణాల్లో మన పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లి స్థానిక ఎన్నికల్లో అత్యధిక పంచాయతీలు గెలిచే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు...

ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి. వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు చర్ల మండల కన్వీనర్ కో కన్వీనర్ దొడ్డి తాతారావు అయినవోలు పవన్ కుమార్ దుమ్ముగూడెం మండల కన్వీనర్ కో కన్వీనర్ కనితి రాముడు ఎండి జానీ పాషా. భద్రాచలం మండలం సీనియర్ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్ తుమ్మలపల్లి గణేష్ మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి పూజ లక్ష్మి కెవి రమణ గాడిద దామోదర్ ప్రకాష్ తదితర మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ రంగాల నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి.

- టీజేఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పూనెం ప్రదీప్ కుమార్.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),,నవంబర్ 27,** ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే కేటాయించాలని తెలంగాణ జన సమితి పార్టీ భద్రాచలం నియోజకవర్గ కోఆర్డినేటర్ పూనెం ప్రదీప్ కుమార్ కోరారు. భద్రాచలం పట్టణంలో రెండవ విడత నిర్మించిన సుమారు 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇల్లు లేని అర్హులైన నిరు పేదలను గుర్తించి గతంలోనే ఇండ్లు కేటాయించారని, కొన్ని అనివార్య కారణాలవల్ల కేటాయించిన వారికి ఇండ్లు పంపిణీ చేయలేకపోయారని, గత సంవత్సరం ఇండ్లు వచ్చిన పేదలకే ఆ ఇండ్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గత కొద్ది రోజులుగా అప్పటి ఇండ్ల జాబితా మారుస్తున్నారనే ప్రచారం జరుగుతుందని, ఏ ఒక్క పేరు మారిన సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గ్రామ సభకు పిలిచిన 117 మంది లబ్ధిదారుల కు డిసెంబర్ 9 లోపు ఇండ్ల పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు విషయంలో తగు శ్రద్ధ తీసుకోవాలని, ఏ విధమైన అవకతవకలు జరిగేందుకు ఆస్కారం లేకుండా గుర్తించిన పేదలకే ఇండ్లు కేటాయించే విధంగా ఆదేశించాలని ఆయన కోరారు. రాజకీయ కారణాలు పక్కనపెట్టి అర్హులైన పేదలకే ఇండ్లు దక్కాలని ఆయన అన్నారు. ఏ ఒక్క పేరు మారిన ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని ఆయన తెలిపారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి....!

- ఎంఈఓ రమాదేవి..
- లయన్ ఎంజిఎఫ్ మదన్ మోహన్...
- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్టు లు పంపిణీ...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 27,**
విద్యార్థులు శారీరక మానసిక దృఢత్వం కోసం క్రీడలు ఎంతో దోహదపడతాయని విద్య తో పాటు క్రీడల కి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని భద్రాచలం మండల విద్య అభివృద్ధి అధికారి రమాదేవి
లయన్స్ క్లబ్ పి ఎం జె ఎఫ్ మెంబర్ మదన్ మోహన్ అన్నారు. బుధవారం స్థానిక నన్నపనేని మోహన్ హైస్కూల్.....
 జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో క్రీడా పరికరాలను అందించారు ఈ సందర్భంగా భద్రాచలం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిట్టినీడు రామలింగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తే జాతీయ స్థాయిలో రాణిస్తారని అభిప్రాయపడ్డారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు లయన్స్ క్లబ్ బాధితులకు అండగా ఎన్నో సేవా కార్యక్రమలు నిర్వహిస్తుందని ఇప్పుడు విద్యార్థులకు కూడా క్రీడా పరికరాలను అందించి మరోసారి లయన్స్ క్లబ్ తమ ఔదార్యాన్ని చాటుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు. గాదె మాధవరెడ్డి..భీమవరపు వెంక రెడ్డి. పల్లంటి దేశప్ప. అను గోజు నరసింహా చారి ఉడతా రమేష్ తోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థుల జీవితానికి పునాది నిర్మాణమే ఉద్దీపకము పుస్తకం. - ఐటీడీఏ పీవో రాహుల్




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 27,**విద్యార్థులకు భవిష్యత్తును నిర్మించాలంటే భావితరం నుంచి పునాది నిర్మాణం జరగాలని అందుకు ఎంతో కష్టపడి శ్రమించి ఉన్నత శిఖరాలకు చేరేందుకు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉద్దీపకము అనే పుస్తకాన్ని రూపొందించినారు.మణుగూరు మండల పరిధిలోని గుట్టమల్లారం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం నాడు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,పీవో రాహుల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పుస్తకం వలన ప్రభుత్వ పాఠశాలలో గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి పేద విద్యార్థికి ఈ పుస్తకం ద్వారా జ్ఞానాన్ని అందిస్తుందని ఆ జ్ఞానం వలన ఆ విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరేందుకు ఎంతో సహాయ పడేందుకు ఉద్దీపకము అనే పుస్తక%శీ% ఎంతగానో ఉపయోగం పడుతుందనీ విద్యార్థుల భవిష్యత్తు ప్రారంభ దశలోనే బలంగా ఉంటేనే వారు ఎరువుల ఉన్నత శిఖరాలకు చేరుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈఓ స్వర్ణ జ్యోతి, ఎంపీఓ వెంకటేశ్వరరావు, డిడి మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 27,** ఇందిరమ్మ ఇండ్లు మరియు జీవో నెంబర్ 76 లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దారులు తో ప్రజావాణిలో వచ్చిన భూమి ఫిర్యాదులు , జీవో నెంబర్ 76, పోడు భూముల సమస్యలపై మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులపై త్వరితగతిన నివేదికలు అందించాలని, సమస్యలతో కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఇబ్బందులకు గురి కాకుండా తగిన పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. జీవో నెంబర్ 76 ప్రకారం వచ్చిన దరఖాస్తులను తాసిల్దారులు అందరూ తమ పరిధిలో క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి అయినవి, ఇంకా పరిశీలన చేయవలసినవి, పరిశీలన అనంతరం తిరస్కరించిన దరఖాస్తులు, డిమాండ్ నోటీస్ జారీ చేసిన దరఖాస్తులు మరియు చెల్లింపులు పూర్తిచేసిన దరఖాస్తులు మొత్తం పూర్తి వివరాల తో కూడిన నివేదికలను అందించాలని ఆదేశించారు.జీవో నెంబర్ 76 ప్రకారం 2014 ముందు ఉన్న ధ్రువీకరణ పత్రాలు తప్పకుండా దరఖాస్తుకు జతపరచాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.

 తాసిల్దార్లు తమ పరిధిలోని పోడు భూమి సమస్యల కు సంబంధించి ఎవరైతే దరఖాస్తు చేసుకొని వివిధ కారణాలవల్ల మంజూరు అయి ఉండి పట్టా పాస్ పుస్తకం జారీ అవ్వలేదో వారి వివరాలకు సంబంధించి నివేదికలను అందించాలని, తద్వారా వారి యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించి పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేస్తామని కలెక్టర్ అన్నారు.

 జిల్లాలో మొత్తం 323 ఇందిరమ్మ ఇండ్లు అందుబాటు లో ఉన్నాయని, వాటికి గాను లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఆయన అన్నారు. లబ్ధిదారులు ఎంపిక గాను తాసిల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి నిరుపేద కుటుంబాలను గుర్తించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలు మరియు నిరుపేద కుటుంబాలు నివసించే కాలనీలో సందర్శించి పేదలను గుర్తించాలన్నారు. రానున్న మూడు రోజుల్లో నిరుపేద కుటుంబాలను గుర్తించి నివేదికలో అందించాలని, నివేదికలను అనుసరించి ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి అందరి సమక్షంలో లబ్ధిదారుల జాబితా పై అభ్యంతరాలు సేకరించాలని అన్నారు. అనంతరం లబ్ధిదారుల ఎంపిక తుది జాబితా సిద్ధం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు అధికారులు ఎటువంటి అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు.

## బాల్య వివాహరహిత భద్రాద్రి కై ప్రతిజ్ఞ పూనుదాం

- జిల్లా పాలనాధికారి జితేష్. వి.పాటిల్




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),పాల్వంచ 27,**బాల్య వివాహాలను నిర్మూలించాలంటే సామాజిక భాగస్వామ్యం ఎంతో కీలకమని అందుకు అందరం కలిసి బాల్య వివాహాలను చేయము ప్రోత్సహించము అని ప్రతిజ్ఞ కోణాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు .యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆలయన్స్ ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ పాల్వంచ నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈరోజు దేశవ్యాప్తంగా బాల్య వివాహల నిర్మూలనకై అన్ని జిల్లాల్లో ఒకేసారి ప్రతిజ్ఞ చేస్తున్నారని ఇది బాలల యొక్క భవిష్యత్తుకు ఎంతో కీలకంగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం అని అనదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని బాల్య వివాహం అనేదే లేని సూర్యపేటకై నిరంతరం శ్రమించాలని కోరారు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాలలకు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల బాలికలకు శారీరక మానసిక ఆరోగ్య రుగ్మతలు వస్తాయని సరైన పరిపక్వత లేక పుట్టే పిల్లలు కూడా అనేక రకాల లోపాలతో పుట్టడం వల్ల జీవితాంతం ఆ మనోవేదన అనుభవించాల్సి వస్తుందని కొన్ని సందర్భాలలో మాత శిశు మరణాలు కూడా జరుగుతాయని ఈ నష్టాల వలన స్త్రీ పురుష నిష్పత్తి కూడా గణనీయంగా పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉంది అని ఆ ధర్మాన్ని కాపాడే సమయంలో ప్రభుత్వం అక్కడ ఉంటుందని బాల్య వ్యవహారాల నిర్మూలనలో కూడా పూర్తిస్థాయి బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.బాలలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం అందిస్తామని తెలిపారు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని పారాలిగల్ వాలంటీర్ల ద్వారా బాలలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు చిన్నపిల్లలకు మ్యారేజ్ చేస్తే పెళ్లి చేసిన వారికి పురోహితుడికి వచ్చిన బంధు గణాల పై కేసు నమోదు అయితే రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయలు వరకు విధించవచ్చునని తెలిపారు.

బాలలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారం అందిస్తామని తెలిపారు. మనకు గర్ల్ చైల్డ్ బంగారం తో సమానము అని అన్నారు వారిని బంగారంలా చూసుకోవాలని అన్నారు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అంబేద్కర్ సాదిక్ పాషా మాట్లాడుతూ బాల్య వివాహం అనేది చట్టరీత్యా నేరము దీనికి పాల్పడిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుంది అని తెలిపారు.అలాగే బాల్యవివాహాల వలన కలిగే నష్టాల గురించి బాలికలే కాకుండా బాలురకు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు.మరో అతిథి జిల్లా సంక్షేమ అధికారి లెనినా మాట్లాడుతూ సంక్షేమ శాఖ ద్వారా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాల బాలికల శ్రేయస్సుకై అనేక రకాల కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు క్షేత్రస్థాయిలో బాల్య వివాహ నిరోధక అధికారులు నిరంతరం పనిచేస్తూ ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే వెళ్లి వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ బాలలను వారి యొక్క విద్య కొనసాగేలా చూస్తున్నట్లు తెలిపారు.జి సి డి ఓ అన్నామణి మాట్లాడుతూ పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని వ్యక్తిగత శుభ్రత పాటించాలని బాలికలు అందరూ చదువులలో ఆటలలో రాణించాలని నేటి బాలలే రేపటి పౌరులని మీ మేధస్సు దేశానికి ఎంతో అవసరం అని తెలిపారు.జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరి కుమారి మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ద్వారా బాలలకు అన్ని రకాల సేవలను అందిస్తున్నామని ఎవరైనా బాల్య వివాహం చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు.బాల్య వివాహాలు లేని భద్రాద్రి కొత్తగూడెం కై ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా తీసుకొని ప్రజల భాగస్వామ్యంతో త్వరలోనే ఆ అక్కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎయిడ్ సంస్థ కోఆర్డినేటర్ రాజేష్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా గత రెండున్నర సంవత్సరాలుగా బాల్య వివాహాల నిర్మూలనకు క్షేత్రస్థాయిలో నిత్యం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ తల్లిదండ్రులకు బాల బాలికలకు ప్రజలకు బాల్య వివాహాలు చేయడం వలన కలిగే నష్టాలను వివరిస్తూ వారి పిల్లలు ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకొని దేశవ్యాప్తంగా ఒకేసారి అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఒక బాలి వివాహ నిరోధక అధికారిని ఢిల్లీలో జరిగే కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది అని కేంద్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి అన్నపూర్ణాదేవి కారు బాల్య వివాహ ముక్త్ భారత్ అనే క్యాంపెయిన్ను ప్రారంభించినట్లు తెలిపారు అందులో భాగస్వాములు అవ్వడం ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలు మరువలేనివని అన్నారు .అనంతరం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో ప్రతిజ్ఞ జరిగే సమయంలోనే బాల బాలికలు అందరి చేత కలెక్టర్ బాల్య వివాహ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏఐడీ సంస్థ కోఆర్డినేటర్ రాజేష్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు సాదిక్ పాషా, అంబేద్కర్,జిల్లా సంక్షేమ అధికారిని లెనిన్, జి సి డి ఓ అన్నామని, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, డి సి పి ఓ హరి కుమారి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని తులసి, సీనియర్ అడ్వకేట్ మెండు రాజమల్లు, ఏఐడీ కుటుంబరావు, శేఖర్, మోహన్, జ్యోతి, 1098 టీం, సఖి వన్ స్టాప్ సెంటర్ టీం, డిస్ట్రిక్ హబ్ టీం, అంగన్వాడీలు ఆశా వర్కర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి

పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**సికె న్యూస్ ప్రతినిధి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం సంజయ్ నగర్ లో కాంగ్రెస్ నాయకులు జేవిఎస్ చౌదరికి చెందిన ఎస్ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హల్ ను రెవిన్యూ, నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుతో పాటు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## మణుగూరు ఏరియా ను సందర్శించిన సింగరేణి డైరెక్టర్ జి. వెంకటేశ్వర రెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 27,**సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ను సందర్శించిన సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) అండ్(పా) జి. వెంకటేశ్వర రెడ్డి ముందుగా మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్ టి.లక్ష్మీ పతి గౌడ్ కలిసి సంబంధిత అధికారులతో ప్రాజెక్టు ఆఫీసు లో సమావేశం నిర్వహించారు, అనంతరం కొండాపురం మైన్ ఏజెంట్ వీరభద్ర రావు , మరియు బైరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మేనేజర్ తో కలిసి సందర్శించారు అనంతరం పికే ఓసి -2 వ్యూ పాయింట్ వెళ్ళి క్వారీ లో జరుతున్న ఉత్పత్తి , మరియు యంత్రాల పని విధానం గురించి తెలుసుకుని అధికారులకు సూచనలు యిచ్చారు, క్వారీ లో బొగ్గు ఉత్పత్తిని పరిశీలించారు .అనంతరం ఓసి- 4 వ్యూపాయింట్ చేరుకుని అక్కడి నుంచి క్వారీ ని వీక్షించారు, తరువాత ఎం ఎన్ జి, ఓ సీ (పి) కి వెళ్ళి అక్కడ వ్యూపాయింట్ నుంచి క్వారీ నీ వీక్షించారు అనంతరం అధికారులతో మాట్లాడుతూ సింగరేణి సంస్థ నిర్దేశించిన బొగ్గు లక్ష్యసాధన కోసం అధికారులు, కార్మికులు సమిష్టి కృషితో పని చేయాలని కోరారు,
ఈ కార్యక్రమం లో ఎస్వోటూ జీఎం శ్యాం సుందర్ , ప్రాజెక్ట్ అధికారి పికే ఓసి, లక్ష్మీ పతిగౌడ్, పి.కె ఓసి .2మైన్ మేనేజర్ సురేష్, ప్రాజెక్ట్ ఇంజనీరి వీరభద్రుడు , పి.కె ఓసి. 4 మేనేజర్ రమణ రెడ్డి, మణుగూరు ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ నివాసచారి, మేనేజర్ రాజేశ్వరరావు, సర్వే అధికారులు చిట్టా శ్రీనివాస్, శ్రీ రాజేశ్వరావు ,ఉన్నాతాదికారులు ఏరియా సెక్యూరిటీ అధికారి కట్లా శ్రీ నివాస్ మరియు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో వర్కర్స్ యూనియన్ భద్రాద్రి జిల్లా నూతన కమిటీ ఎన్నిక.

అధ్యక్షులుగా అనిల్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 27,** ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య బుధవారం ప్రకటించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేష గిరిభవన్ జరిగిన నూతన కౌన్సిల్ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా అనిల్ (అశ్వారావుపేట), ప్రధాన కార్యదర్శిగా మర్రి కృష్ణ (కొత్తగూడెం), ఉపాధ్యక్షులుగా బడుగు భాస్కర్, విజ్జి, ఆరెల్లి కృష్ణ, పుట్ట లక్ష్మణ్, ముక్కెర లక్ష్మణ్, సహాయకార్యదర్శులుగా జోసెఫ్, బాబు జానీఖాన్, షాకీర్, అక్బర్ హుస్సేన్, ఆర్గనైసింగ్ కార్యదర్శులుగా కోటేశ్వర్ రావు, శివ, సురింనేని జనార్దన్, వీర్ల దుర్గ, జలీల్ లను ఎన్నుకున్నట్లు జమలయ్య తెలిపారు, వీరితోపాటు 47మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు జమలయ్య తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలపై నూతన కమిటీ సభ్యులు స్పందిస్తూ వారి సమస్యల పరిస్కారంకోసం కృషిచేయాలని సూచించారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్, బాతుల సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఐటీడీఏ సహకారముతో స్వసక్తి తో జీవనాధారం పెంపొందించుకోవాలి.

**ఐటీడీఏ పరిపాలనాధికారి అధికారి సున్నం రాంబాబు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 27.**
ఆదివాసి గిరిజన మహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా ఐటీడీఏ సహకారముతో స్వసక్తి తో జీవనాధారం పెంపొందించుకోవడానికి చిన్న తరహా పరిశ్రమలు నెల కొల్పుకొని ఆరోగ్యకరమైన తినుబండారాలు తయారు చేసి వాటిని అమ్మకాలు జరిపి వారి కుటుంబాన్ని పోషించు కోవడమే కాక పది మందికి ఉపాధి కల్పిస్తున్న మహిళలకు ప్రతి ఒక్కరూ చేయూత అందించాలని ఐటీడీఏ పరిపాలనాధికారి అధికారి సున్నం రాంబాబు అన్నారు.
బుధవారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం రోడ్డులోని గోపాలకృష్ణ థియేటర్ ఎదురుగా భద్రాద్రి శ్రీరామ జాయింట్ లియా బిలటి యూనిట్ మహిళల మిల్లెట్ మ్యాజిక్ న్యూట్రిషన్ బిస్కెట్ షాపును ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆదేశాల మేరకు ఎస్ ఓ భాస్కర్ మరియు జేడీఎం హరికృష్ణ తో కలిసి పూజలు నిర్వహించి ప్రారంభించారు. షాపులోని రాగి, జొన్న మరియు ఇతర న్యూట్రిషన్ పదార్థాలతో తయారుచేసిన బిస్కెట్లను వారు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని ఆదివాసి మహిళలు వారే సొంతంగా తయారుచేసిన మిల్లెట్ మ్యాజిక్ బిస్కెట్లు ఎటువంటి కల్తీ లేకుండా తయారు చేసి ఆర్థికంగా లబ్ధి పొంది జీవనోపాధి కల్పించు కుంటున్నారని, ఖాళీ సమయాలలో ప్రతి మనిషికి ఆరోగ్యానికి పనికివచ్చే మిల్లెట్ బిస్కెట్లు కొర్రల తో తయారు చేసే బిస్మిల్లా బాద్, రాగి మరియు జొన్న జావా, ప్రతి



సోమవారము ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ముఖ్య సందర్భాలలో స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రముఖులకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి అవకాశం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఎటువంటి కల్తీ లేకుండా వారు సొంతంగా తయారు చేసిన ఈ తిను బండారాలు ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి వారి జీవన భృతికి తోడ్పాటు అందించాలని అన్నారు. మిల్లెట్ బిస్కెట్లు, కొర్రలతో తయారు చేసే బిస్మిల్లా బాద్, రాగిజావ ,జొన్న జావా శరీరానికి ఎటువంటి రుగ్మతలు రాకుండా అన్ని సమపాలల్లో కలిపి తయారు చేస్తారని అటువంటి ఆరోగ్యాన్నిచ్చే తినుబండారాలు ఇంటిల్లిపాది తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. దేవస్థానానికి వచ్చే భక్తులకు సరసమైన ధరలకు మిల్లెట్ మ్యాజిక్ బిస్కెట్లు అందించి వీటి యొక్క ప్రాముఖ్యతను అందరికీ తెలిసేలా మహిళలు వాటి తయారీ విధానం గురించి షాపుకు వచ్చే ప్రజల కు భక్తులకు తెలియజేయాలని, అలాగే బిస్కెట్లకు సంబంధించిన మ్యాప్ తయారుచేసి షాప్ ముందు ప్రదర్శించాలని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో రామ్ కుమార్, గ్రూప్ మహిళలు వెంకటలక్ష్మి, లలిత,సమ్మక్క, మంగ వేణి, నాగ ప్రమీల, చుక్కమ్మ, రూప తదితరులు పాల్గొన్నారు.

# పోటు ప్రసాద్'కు సిపిఐ భద్రాద్రి జిల్లా సమితి ఘన నివాళి.

- కన్నీరుపెట్టిన కూనంనేని.
- శోకసంద్రంలో సిపిఐ శ్రేణులు.
- 29న ఖమ్మంలో ప్రసాద్ అంత్యక్రియలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 27,**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ (63) ఖమ్మంలో గుండెపోటు తో బుధవారం ఉదయం మృతిచెందారు. మృతదేహాన్ని పార్టీ శ్రేణులు, అభిమానుల సందర్శనార్థం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం 'గిరి ప్రసాద్ భవన్'లో ఉంచారు. మృతదేహాన్ని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సందర్శించి నివాళులర్పించారు, ప్రసాద్ మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, ఎస్ డి సలీం, సారెడ్డి పుల్లారెడ్డి, రావులపల్లి రవికుమార్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, నాయకులు వట్టికొండ మల్లికార్జునరావు, వాసిరెడ్డి మురళి, జి రామకృష్ణ, మైనార్టీ సంఘం నాయకులు, కొత్తగూడెం ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి తదితరులు మృతదేహాన్ని సందర్శించిఘన నివాళులర్పించారు. విద్యార్థి, యువజన సంఘం నాయకుడిగా, ఏఐటీయూసీ నాయకుడిగా, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పార్టీకి, ప్రజా సంఘాలకు యెనలేని సేవలందించిన మచ్చలేని నాయకుడు పోటు ప్రసాద్ అని, అయన ఆకస్మిక మృతి తీవ్ర ద్రిగ్భాంతికి గురి చేంసిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 29న ఖమ్మం లో జరిగే అంత్యక్రియలకు పార్టీ, ప్రజాసంఘాల శ్రేణులు తరలిరావాలని కోరారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రల ప్రారంభోత్సవంలో పాల్గొని నడిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నేతృత్వంలో చేపట్టిన పాదయాత్రలలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ నుండి వేములవాడ వరకు మొదలైన పాదయాత్రల ప్రారంభోత్సవంలో పాల్గొని నడిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు . ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో పొందుపరిచిన హామీలైన ప్రతి ఉద్యమకారుడు కి 250 చ.గ. ల ఇంటి స్థలం తో పాటు గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయల పెన్షన్ మంజూరు చెయ్యాలని మరియు తదితర డిమాండ్ ల అమలుకై ఈ మహాపాదయా త్ర ను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు . ఈ పాదయాత్ర గురువారం వేములవాడ చేరుకుని అక్కడ ముగిస్తుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసారయ్య , తెలంగాణ ఉద్యమకారులు రవీంద్ర చౌహాన్ , శ్రీనివాస్ నాయక్ , మోదుగు ఆశీర్వాదం , బచ్చు రమణ , రెడ్డెబోయిన వర లక్ష్మి ఉమ్మడి ఖమ్మం డిస్ట్రిక్ట్ ఉమెన్ చైర్మన్ , గాలి రాము గౌడ్ , ఎల్లన్న గౌడ్ , ఎస్.కె యాకోబు , సుందర్రావు , చక్రధర్రావు , కామని అనంత లక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , పద్మ , మరీ , యక లక్ష్మి , షేక్ యాకుబ్ , గాలి రాము , అంకాలు చక్రధర్ రావు , చాగంటి ప్రసాద్ , ఇనుప సుంధారావు , నారపొంగు వెంకటి , నారాపొగు సైధులు , లంజాపల్లి బాబు , కోప్పుల ముని , రచమళ్ళ ఉమాయాదవ్ , ఆకారపు కృష్ణ వేణి , గద్దె వెంకటరమయ్య , అమీన్ తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం

**– ఆటో వర్కర్స్ యూనియన్ వనసమారాధనలో దయాకర్ రెడ్డి**

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం సాధ్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని గోపాలపురం మామిడితోటలో ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా, అధ్యక్షుడు సిహెచ్. విప్లవ్ కుమార్ ఆధ్వర్యంలో వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అలాగే కార్మికులకు కూడా తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. మంత్రి పొంగులేటి, మరో ఇద్దరు జిల్లా మంత్రుల చొరవతో జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పక్షాన అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యూ సీ ఆటో వర్కర్స్ యూనియన్



రాష్ట్ర అధ్యక్షులు ఎ. నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిజ్జల రామకృష్ణ రెడ్డి, ఆటో యూనియన్ పార్లమెంటు కమిటీ అధ్యక్షులు బొల్లిని నాగరాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సైదులు, నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, పార్లమెంటు కమిటీ ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు, నగర ప్రధాన కార్యదర్శి ఎ. ప్రభాకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పాష, జిల్లా కార్యదర్శి దేవా, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దల నగేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాయుడు, నగర ఉపాధ్యక్షుడు జానీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి గడ్కరీని కలిసిన ఎంపీలు రఘురాం రెడ్డి బృందం

- రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని వినతి
- ఖమ్మం జిల్లాలో హైవేల గురించి ప్రస్తావించిన లోక్ సభ సభ్యులు రామ సహాయం



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి బుధవారం కలిశారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ రఘురాం రెడ్డి.. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ మిగతా ఎంపీలు మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేష్ శెట్కర్ , గడ్డం వంశీకృష్ణ తదితరులతో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో.. కొనసాగుతున్న నేషనల్ హైవేల పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీలు కోరారు. జాప్యం లేకుండా వేగవంతం చేయాలని విన్నవించారు. రాష్ట్ర పర్యటనకు రావాలని.. ఇక్కడి హైవేల నిర్మాణ పురోగతిపై సమీక్షించాలని కోరారు.
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రాజెక్టులపై ప్రస్తావించిన ఎంపీ రఘురాంరెడ్డి
ఉభయ ఖమ్మం జిల్లాలకు సంబంధించిన పలు హైవేల అంశాలను కేంద్ర మంత్రి గడ్కరీ కి ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి వివరించారు. ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో.. తల్లంపాడు, సోమవరం, చిట్ట గూడెం, రేచర్ల అలైన్మెంట్ గురించి, కోదాడ-ఖమ్మం హైవే పనులపై మాట్లాడారు. ఖమ్మం- విజయవాడ జాతీయ రహదారికి సంబంధించి.. వీ.వెంకటాయపాలెం గ్రామం నుంచి బ్రాహ్మణపల్లి వరకు ప్యాకేజీ -1 పై చర్చించారు. ఇంకా.. కొత్తగూడెంలో నూతన కలెక్టరేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, పట్టి పినపాక వద్ద కిన్నెరసానిపై రెండవ వంతెన నిర్మాణ అవసరం, కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్ వరకు, భద్రాచలం పట్టణంలో సెంట్రల్ లైటింగ్ కావాలని కోరారు. ఎన్ హెచ్ 65 జగ్గయ్యపేట వయా వైరా నుంచి కొత్తగూడెం వరకు జాతీయ రహదారిగా ప్రకటన, అప్ గ్రేడేషన్ ప్రతిపాదనలపై ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడారు. అనంతరం ఎంపీలంతా.. కేంద్ర మంత్రి గాడ్కరీని శాలువాతో సత్కరించి..రాష్ట్ర పర్యటనకు రావాల్సిందిగా కోరారు.

# భద్రాచలం మండలంగా ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

**తెలిపిన టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 27,**
భద్రాచల పట్టణాన్ని మండలం గా ఏర్పాటు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం భద్రాచలం నియోజకవర్గం ఎంతో నష్టపోయిందని, ఆ తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు భద్రాచలాన్ని అభివృద్ధి ఆమడ దూరంలో ఉంచిందని. అభివృద్ధి విషయాన్ని పక్కన పెడితే ఒక గ్రామ పంచాయతీగా ఉన్న భద్రాచలం పట్టణాన్ని మూడు పంచాయతీలు గా విభజిస్తూ జీవో విడుదల చేసి భద్రాచల పట్టణాన్ని ముక్కలుగా విభజించే ప్రయత్నం చేశారని. ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మూడు పంచాయతీల జీవో కు వ్యతిరేకంగా ఆ జీవో రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగా నేను కోర్టును సైతం ఆశ్రయించడం జరిగిందని.
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గం నీ అభివృద్ధి చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని. కాంగ్రెస్ పార్టీ చెప్పిందంటే చేస్తుంది అని ఈ జీవో ఒక ఉదాహరణ అని, ఈరోజు విడుదలై నటువంటి జీవోలో భద్రాచలాన్ని ఒకే మండలం గా, ఆ మండలంలో భద్రాచలం ఒకే గ్రామ పంచాయతీగా ఉంచటం భద్రాచల ప్రజలందరూ ఎంతో ఆనందించదగ్గ విషయమని. భద్రాచల గ్రామానికి గ్రామపంచాయతీ ఎన్నికలు, మండల పరిషత్ ఎన్నికలు జరిపేందుకు ఈ జీవో ద్వారా పరిష్కారం చూసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి,ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్కకి,మంత్రి వర్యులు సీతక్కకి, పొంగులేటి శ్రీనివాస రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావుకి, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, భద్రాచలం ప్రాంత సమస్యను సీఎం దృష్టికి,మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజల సమస్యను పరిష్కారం చూపే దిశగా నడిపించిన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుకి, మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్యకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

**ఈ విషయంపై హర్షం వ్యక్తం చేసిన వారిలో....**
భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్,బ్లక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుబలుసు నాగ సతీష్, మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్,ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,బీసీ సెల్ నాయకులు రాగం సుధాకర్, ఆర్ జీ సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ మగపు రాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఆన్లైన్లో తప్పులు లేకుండా చూడాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి
- ఐటిడిఏ పిఓ రాహుల్

**సికే న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 27,**సమగ్ర కుటుంబ సర్వేలో డేటా, ఆన్లైన్ చేసేటప్పుడు తప్పులు లేకుండా చూడాలని ఐటిడిఏ పిఓ రాహుల్ సూచించారు. బుధవారం ఆయన పినపాక మండలంలో పర్యటించారు. ముందుగా పినపాక రైతు వేదికలో జరుగుతున్న సర్వేను మండల అధికారులతో కలిసి ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. నవంబర్ 30వ తేదీలోపు డేటా ఎంట్రీ పని పూర్తి అయ్యే దిశగా అధికారులు కసరత్తు చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైనదని ఎలాంటి పొరపాట్లకు అవకాశం తావు ఇవ్వొద్దన్నారు. అనంతరం పినపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలం అందించాలని డాక్టర్ దుర్గాభవానికి సూచించారు. పీహెచ్సీలో రిజిష్టర్లు, ఆసుపత్రి పరిసరాలు, మందుల నిల్వ లు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబ లకుండా పాటించాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపిస్తున్న శాంపిల్స్, విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా కేసులపై ఆరా తీశారు. ప్రతి రోజు ఎంత మంది రోగులు వస్తున్నారు, వారికి వైద్యం, వైద్య పరీక్షలు ఎలా అందిస్తున్నారు, ఎంత మంది మెరుగయ్యారు అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర సర్వే డేటా ఎంట్రీ పట్ల పీవో అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ కృష్ణ, తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీ ఓ



వెంకటేశ్వరరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు అపకా రమేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నది హారతులకు భారీ ఏర్పాట్లు..





**శ్రీకాళహస్తి, సి కె న్యూస్** కార్తీక మాసం సందర్భంగా నిర్వహించే స్వర్ణముఖి నది జల హారతులకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వారు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈవో బాపిరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో స్వర్ణముఖి నదికి జలహారతులు ఇచ్చే కార్యక్రమం ప్రారంభమైంది. కార్తీక మాసం ముగింపు సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని దేవస్థానం నిర్ణయించింది. ఈనెల 30వ తేదీన సాయంత్రం జల హారతులు ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇఓగా బాధ్యతలు చేపట్టిన బాపిరెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆలయానికి సమీపంలోని సన్నిధి వీధిలో నది ఒడ్డున ప్రత్యేక పందిరి నిర్మాణం జరుగుతోంది. నదిని శుభ్రం చేసి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. దేవస్థానం అధికారులే కాకుండా నీటి పారుదల, మున్సిపాలిటీ, అగ్ని మాపక శాఖ అధికారులతో కూడా సమీక్షించారు. జల హారతులు ఇచ్చే సందర్భంగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. అధికారుల సలహాలు, సూచనలు కూడా విన్నారు. తుపాన్ ఉందనే సమాచారంతో భక్తులు అవస్థలు పడకుండా కార్యక్రమాన్ని తిలకించడానికి ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల భక్తులు కూడా వచ్చే అవకాశం ఉండడం వల్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. నీటి పారుదలశాఖ ఈఈ మదన్ మోహన్ రాజు, దేవస్థానం డిప్యూటీ ఇఓ కృష్ణారెడ్డి, ఆలయ ఈ ఈ మురలీధర్ రెడ్డి, ఏఈవో లోకేష్ రెడ్డి పనులను పర్యవేక్షిస్తున్నారు...

## శ్రీకాళహస్తి ఆలయంలో తగ్గిన రద్దీ ...

**ముక్కంటి సేవలో విద్యాశాఖ కమిషనర్...**





**శ్రీకాళహస్తి, సి కె న్యూస్** శ్రీకాళహస్తీశ్వరా లయంలో భక్తుల రద్దీ కొంతమేరకు తగ్గింది. కార్తీక మాసం సందర్భంగా సోమవారం వరకు భారీగా రద్దీ కనిపించింది. ఆ తర్వాత రద్దీ తగ్గింది. బుధవారం సాధారణ రద్దీ ఏర్పడింది. కార్తీక మాసం 4 సోమవారాలు పూర్తి కావడం, బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాన్ వల్ల భారీ వర్షాలు వస్తాయని ప్రభుత్వం హెచ్చరికలు చేయడంతో రద్దీ బాగా తగ్గింది. తుపాను ప్రభావం తమిళనాడు పై ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అందువల్ల తమిళనాడు నుంచి భక్తుల రాక గణనీయంగా తగ్గింది. విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు బుధవారం స్వామి అమ్మవార్ల ను కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం తర్వాత తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం ఆలయం ఆవరణలో ఆకాశ దీపాన్ని వెలిగించారు. కార్యక్రమంలో ఈవో బాపిరెడ్డి సతీమణి సుధ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు...

## తుర్లపాటి వెంకట నగేష్ జన్మదిన వేడుకలు.



**చిలకలూరిపేట: సి కె న్యూస్** పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం కార్యాలయం నందు గురువారం మెట్రో ఉదయం టీవీ రాష్ట్ర కోఆర్డినేటర్ తుర్లపాటి వెంకట నగేష్ జన్మదిన వేడుకలు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ తుర్లపాటి వెంకట నగేష్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తన సామాజిక వర్గీయుల కోసం పలు దేవాయలయాలు నిర్మింప చేయడమే కాకుండా మద్ది విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ నిర్మాణం కోసం కృషి చేశారని, ఇలా మరెన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం పాత్రికేయులు, ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆఫీసర్స్ బీ అలర్ట్...!

- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు.
- కొత్తగూడెం జిల్లా అధికారులకు మంత్రి పొంగులేటి స్వీట్ వార్నింగ్ ...!
- పలు శాఖల అధికారుల పనితీరు పై ఫిర్యాదులొస్తున్నాయ్.
- పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరిక.
- సీఎస్ఆర్ నిధులు నిర్వీర్యం కాకుండా సీపీవో బాధ్యతయుతంగా వ్యవహరించాలి.
- పంచాయతీ సెక్రటరీలపై డీపీవో, ఎమ్మార్వోలపై ఆర్డీవో పర్యవేక్షణ తప్పనిసరి.
- అన్ని శాఖల అధికారులను అడిషనల్ కలెక్టర్ సమన్వయం చేసుకోవాలి.
- కొత్తగూడెం జిల్లా అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 27,**తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం జిల్లా అధికారుల పై ఫైర్ అయ్యారు. కొత్తగూడెం జిల్లా పర్యటనకు బుధవారం వచ్చిన ఆయన అప్పటికప్పుడు పలు శాఖల అధికారులతో చుంచుపల్లి లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై వేటు తప్పదని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందడం లో, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలుంటాయన్నారు. పలు శాఖల అధికారుల పై ఫిర్యాదు లొస్తున్నాయని, అవి పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... సీ ఎస్ ఆర్ ద్వారా వచ్చే నిధులు నిర్వీర్యం అవుతున్నట్లు తన దృష్టికి వచ్చింద వాటిని మంచి పనులకు వినియోగించాలని లేకపోతే శాఖపరమైన చర్యలుంటాయని సీపీవోను హెచ్చరించారు. ఆయా ప్రాంతాల్లో జరిగే రోడ్డు అభివృద్ధి పనులకు అటవీ శాఖ నుంచి అవసరమైన అనుమతులను అలస్యం లేకుండా పొంది పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ ఈలకు సూచించారు. గ్రామాల్లో పనిచేసే వంచాయతీ సెక్రటరీలు నివాసం ఓ చోట విధులు మరో చోట నిర్వహిస్తుండటం తో ఆయా గ్రామాల్లో వారికి పట్టు ఉండటం లేదని వెంటనే ఆయా గ్రామాల సెక్రటరీలు వారు పనిచేస్తున్న గ్రామాలకు నివాసం మారాలని సూచించారు. వారిపై డీపీవో పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో వీధిలైట్లు, మంచినీరు ఇతరత్రా సమస్యలేవీ లేకుండా చూడాలన్నారు. అలాగే జిల్లాలోని పలు మండలాల్లో ఎమ్మార్వోల పై వరుస ఫిర్యాదులందుతున్నాయని తెలిపారు. ఎమ్మార్వోల ను పర్యవేక్షించే బాధ్యత ఆర్ డీ వో లదేనని సూచించారు. వారి పనితీరు ఎప్పటికప్పుడు తనకు అప్ డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. వాటి ఆధారంగా వారిపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో జరిగే అభివృద్ధి పనుల్లో మెరుగైన పనితీరు కోసం ఒక్కరికే రూ. 50 లక్షల ఆ పై టెండర్లు ఇవ్వాలన్నారు. తద్వారా అతని పై ఒత్తిడి పెంచి పనిని త్వరగా పూర్తి చేయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆర్ డ బ్ల్యూఎస్ అధికారులు వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఆకస్మిక తనిఖీ చేస్తానని నిర్లక్ష్యం వహిస్తున్నట్లు గమనిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. వరిపాలన సజావుగా సాగేందుకు లోకల్ బాడీస్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకోని విధులు నిర్వర్తించాలన్నారు..

## ప్రభుత్వ వసతి గృహాలను తనిఖీ చేసిన తాసిల్దార్, ఎంపీడీవో



**సికె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 27,**పినపాక మండలంలోని ప్రభుత్వ వసతి గృహాలను పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ బుధవారం తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర, బీసీ బాలుర, ప్రభుత్వ జూనియర్ కాలేజీ మేనేజ్మెంట్ హాస్టల్, ఐలాపురం, ఎల్సిరెడ్డిపల్లి, కస్తూరా బాయి ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాల సంక్షేమ అధికారులతో మాట్లాడి సంక్షేమ వసతి గృహాల ఆవరణలో చెత్తా, చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండాలని, ముఖ్యంగా వాటర్ ట్యాంకు పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థులు చదువుతున్న గదుల్లో విద్యుత్ దీపాలు సక్రమంగా ఉండేటట్లు చూడాలని, స్థానాల గదులు పరిశు భ్రంగా ఉండాలని సంక్షేమ శాఖ అధికారులకు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎప్పటికప్పుడు చదువుల పట్ల, శ్రద్ధతో చదివించాలని, అలాగే అల్పాహారం, భోజన సదుపాయాలు సక్రమంగా అందించాలని వారికి సూచించారు. పరిశుభ్రంగా లేని వసతి గృహాల అధికారులపై ఆగ్రహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్సై ఇ. రాజ్ కుమార్

**సి కె న్యూస్ పినపాక నియోజకవర్గం నవంబర్ 27,**పినపాక:మండల కేంద్రమైన పినపాక గోపాలరావుపేట గ్రామాల మధ్య బుధవారం సాయంత్రం ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులతో ఆయన మాట్లాడుతూ... డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలియపరిచినారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురై మిమ్మల్ని నమ్ముకున్న మీ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వాహనాన్ని వాహన పత్రాలను, అనుమానిత వాహనదారులను క్షుణ్ణంగా పరిశీలించారు. అంతేకాకుండా చలి తీవ్రత పెరగడం వల్ల వాహనదారులు దూరప్రాంతాలకు ప్రయాణించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలి

● **కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**కోదాడ, సి కె న్యూస్** :ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందాల్ పవార్ కోరారు. బుధవారం కోదాడ మండలం తమ్మర బండ పాలెం,నల్లబండ గూడెం పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. రైతులు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకువచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరతోపాటు, సన్న ధాన్యానికి బోనస్ పొందాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని, ఈ విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. కొనుగోలు చేసిన తరువాత రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్య లు ఉన్నా రైతులు తమ దృష్టికి తీసుకొని వస్తే వాటిని పరిష్కరిస్తా మన్నారు. ఇప్పటి వరకు ఎన్ని క్వింటాలు ధాన్యం కేంద్రాలకు వచ్చిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ధాన్యాన్ని తప్పతాళ్లు లేకుండా తేమ లేకుండా తెచ్చి మద్దతు ధర పొందాలని చివరి గింజ కొనే వరకు కేంద్రాలు ఉంటాయని ఆయన తెలిపారు. అనంతరం తమ్మర బండపాలెం లోని దేవాలయాన్ని దర్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ,ఎంఆర్ఓ వాజిద్ అలీ,ఏ ఓ



రజిని,డి టి సి ఎస్ రాంరెడ్డి తదితరులు ఉన్నారు.



## అబ్బురపరిచే రెడ్ డ్రెస్‌లో సారా అలీ ఖాన్ స్టన్స్

# కేతిక శర్మ.. ట్రెడిషనల్ లుక్కులో కూడా అదే జోరు



తన క్యూట్ లుక్స్, గ్లామర్ ప్రెజెన్స్ తో యూత్ ని కట్టిపడేస్తోన్న కేతిక శర్మ మరోసారి అందర్నీ ఆశ్చర్యపరిచింది. తాజాగా ఆమె సోషల్ మీడియా ద్వారా పంచుకున్న ఫోటోలు వైరల్ అవుతూ, అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. “భయంకరమైన సోల్, ధైర్యంగల హృదయం మరియు దృఢమైన మనస్సు” అనే క్యాప్షన్‌తో ఫోటోలను షేర్ చేసింది. ఫ్యాషన్ ఫోటోషూట్‌లో కేతిక చూపించిన డిఫర్5 లుక్ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతోంది.ఎక్కువగా గ్లామర్ డోస్ తో కనిపించే అమ్మడు ఈ ఈసారి ట్రెడిషనల్ లుక్ లో అదరగొట్టింది. బ్రాండెడ్ హాఫ్ సారీలో ఆమె చాలా స్టైలిష్ గా కనిపిస్తోంది. దానికితోడు అందమైన హ్యాండ్‌మేడ్ జ్యూవెలరీ, ట్రెడిషనల్ హేర్‌స్టైల్‌తో ఆమె లుక్ అభిమానులను మాయ చేస్తోంది. కేతిక ధరించిన ఆభరణాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫోటో షూట్‌లో తన గ్లామర్ ని కంట్రోల్ చేస్తూ స్టన్నింగ్ లుక్ ని ప్రదర్శించడం అందరి హృదయాలను దోచుకుంది.

అయితే, కేతిక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండటం వల్ల తన అభిమానులతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉంటుంది. ప్రస్తుత ట్రెండ్‌లో ఉన్న ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్‌ను ఫాలో అవుతూ, తరచూ ఫోటోషూట్‌ల ద్వారా తన అందం, స్టైల్ చూపించడం కేతిక స్పెషాలిటీ. ఈ ఫోటోలు ఆమె ఫ్యాషన్ ఐకాన్ గా కూడా పాపులారిటీ తెచ్చాయి.

కేతిక సినిమాల విషయానికి వస్తే, ‘రొమాంటిక్’, ‘లక్ష్య’, ‘రంగ రంగ వైభవంగా’, ‘బ్రో’ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా, ఆమె ఇంకా మంచి సక్సెస్ కోసం ఎదురు చూస్తోంది. అయితే తన సపరేట్ స్టైల్, క్యూట్ లుక్స్‌తో టాలీవుడ్ యూత్ లో మంచి ఫాలోయింగ్ ను సంపాదించుకుంది. ఇలాంటి ప్రత్యేక ఫోటోషూట్లతో కేతిక తన క్రేజ్ ను మరింత పెంచుకుంటూ ఉంది. మరి ఈ గ్లామర్ ఫోటో షూట్స్ ద్వారా అమ్మడు ఏమైనా కొత్త ఆఫర్స్ అందుకుంటుందేమో చూడాలి.



## శ్రద్ధా కపూర్ లుక్ ఒక ఫ్యాషన్ ప్రేమికుల క

# బేబమ్మ... వాళ్లు ఎవరో చెప్పమ్మా?



ఉప్పెన సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతిశెట్టి. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో బేబమ్మ అంటూ కృతి శెట్టిని తెలుగు ప్రేక్షకులు నెత్తిన పెట్టుకున్నారు. ఒక్క సినిమా హిట్ తో పది సినిమాల్లో ఆఫర్లు సొంతం చేసుకుంది. పాపం దురదృష్టం తో కృతి శెట్టికి ఉప్పెన తర్వాత ఆ స్థాయి విజయం సొంతం అవ్వలేదు. ముఖ్యంగా తెలుగు లో కృతి చివరగా నటించిన అన్ని సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడ్డాయి. దాంతో టాలీవుడ్ లో కృతి శెట్టికి ఆఫర్లే రాకుండా పోయాయి. టాలీవుడ్ నుంచి కోలీవుడ్ మరియు మలయాళ సినీ ఇండస్ట్రీకి కృతి షిఫ్ట్ అయ్యింది.  నటిస్తున్న సినిమాలు విడుదలకు రెడీ అవుతున్నాయి. మరో వైపు మలయాళంలో కూడా ఒక సినిమాను చేసింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో కృతి శెట్టి మాట్లాడుతూ... తన కెరీర్ ఆరంభంలోనే సక్సెస్ చూశాను. అయితే ఆ సక్సెస్ క్రెడిట్ మొత్తం నాది కాదనే విషయం తెలుసు. అలాగే ఫ్లాప్ పడ్డప్పుడు మొత్తం బాధ్యత నాది కాదు అనుకుంటాను. నా పని నేను చేసుకుంటూ, నాకు ఇచ్చిన పాత్రకు న్యాయం చేసే విధంగా నటిస్తాను. ఈ క్రమంలో నాకు రావాల్సిన గుర్తింపు వస్తుందని భావిస్తాను అంటూ కృతి శెట్టి చెప్పుకొచ్చింది. %యాశ్రీంశీ =ఝుం% – పాపులర్ గాయకుడిపై లైంగిక వేధింపుల ఆరోపణలు నా కెరీర్ ఆరంభంలో నాకు దక్కిన ఉప్పెన సక్సెస్ చూసి కొందరు అసూయ పడ్డారు. వారు నేను ఫెయిల్ అయితే, నాకు ఫ్లాప్స్ పడితే చూడాలి అనుకున్నారు అంది. వారు ఎవరు అని అడిగితే మాత్రం కృతి నుంచి సమాధానం రాలేదు. కృతి ఒక్క హిట్ తో టాలీవుడ్ లో చాలా ఆఫర్లు సొంతం చేసుకుంది. అయితే స్టార్ హీరోయిన్స్ కి పోటీగా మాత్రం ఆ సమయంలో కృతి ఎదగలేదు అని చెప్పాలి. కనుక ఎవరు కృతి ఫ్లాప్స్ ను కోరుకుంటారు... ఎవరు ఆమె ను టాలీవుడ్ నుంచి పంపాలి అనుకుంటారు అనేది చర్చగా మారింది. ఈ విషయమై కృతి శెట్టి క్లారిటీ ఇవ్వాల్సిందే అంటూ కొందరు విజ్ఞప్తి చేస్తున్నారు. %యాశ్రీంశీ =ఝుం% – తెలుగులో చప్పబడిపోతున్న దళపతి క్రేజ్.. కారణం అదేనా? %టతీవవర్ఘుతీ% సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో ఉండే కృతి శెట్టి ఈసారి ఈ వివాదాస్పద వ్యాఖ్యల కారణంగా వార్తల్లో నిలిచింది. ముందు ముందు కృతి శెట్టి ఇంకా ఎలాంటి వ్యాఖ్యలు చేస్తుందో అని అంతా ఆసక్తిగా చూస్తున్నారు. ప్రస్తుతానికి తమిళ్, మలయాళంలో సినిమాలు చేస్తున్న కృతి శెట్టి టాలీవుడ్ లో సినిమాలు మళ్లీ చేయాలని ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. అంతే తప్ప ఎవరు కూడా బేబమ్మ ను వద్దనుకునే వాళ్ళు లేరు, ఆమె ఫ్లాప్స్ ను కోరుకునే వారు లేరు అంటూ కొందరు నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.